## బిజెపి, బిఆర్ఎస్‌వి చిల్లర రాజకీయాలు

-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫైర్

యాలాల, మే 4, ప్రభాతవార్త:

బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చిల్లరరాజకీయాలు చేస్తున్నాయని వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మండిపడ్డారు. సోమవారం తాండూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉన్నా, ఈరెండుపార్టీలు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రైతులు పండించిన ధాన్యంకుప్పలవద్ద ఫోటోలుదిగి రాజకీయం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. కేంద్రంనుంచి నిధులు అంతంతమాత్రంగానే విడుదల చేస్తుందన్నారు. రాష్ట్రంనుంచి టాక్స్‌లరూపేణా అధికమొత్తంలో కేంద్రం వసూలుచేస్తున్నా, ఉత్తరాదిరాష్ట్రాలకే తాయిలాలు ఇస్తోందని వాపోయారు. ఈవిధంగా అసమానతలు చూపిస్తున్నా, తెలంగాణ ఎంపిలు మౌనంగా ఉన్నారని అన్నారు. తెలంగాణనుంచి ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా, నయాపైసా తీసుకురావడం లేదని విమర్శించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, బుయ్యని మనోహర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## దగాపడ్డ రైతులపక్షాన పోరాడితే అరెస్టులా..?

-మంత్రుల పర్యటనవేళ ఉద్రిక్తత, కుటుంబం శుభకార్యం సమయంలోనే బిజెపినేతల అరెస్టు

-బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి యు,రమేష్‌కుమార్

పెద్దేముల్, మే 4, ప్రభాతవార్త:

తాండూరులో సోమవారం జరగబోయే రైతువారోత్సవ కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పాల్గొననున్న నేపథ్యంలో బిజేపి జిల్లానాయకులు యు.రమేష్ కుమార్‌ను పెద్దేముల్ పోలీసులు ముందస్తుగా అరెస్టుచేశారు. కుటుంబసభ్యుల శుభకార్యం ఉండడంతో తనస్వగ్రామంలోని వ్యవసాయక్షేత్రంలో ఉదయం 6 గంటల సమయంలో రమేష్‌కుమార్‌ను పోలీసులు అకస్మాత్తుగా అరెస్టుచేసి అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా యు.రమేష్‌కుమార్ తీవ్రంగా స్పందిస్తూ మీడియాతో మాట్లాడుతూ సర్కార్ అరెస్టులతో తమగొంతును నొక్కలేదని, అన్నారు. ఈరోజు తాండూరుగడ్డపై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అత్యంత దుర్మార్గమని అన్నారు. వారితో పాటు బిజెపి నాయకులు రాములు, రవి, పరిపూర్ణచారీ, తాండూరు పట్టణంలో నాగారం మల్లేశం, క్రిష్ణముదిరాజ్, శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు అరెస్టు అయినవారిలో ఉన్నారు.

## బిజెపి ఘనవిజయంతో కుల్కచర్లలో సంబురాలు



పటాకులు కాలుస్తున్న బిజెపి నేతలు

కుల్కచర్ల, మే 4, ప్రభాతవార్త:

అస్సాం, పశ్చిమ బెంగాల్, పుదిచేరిలో బిజెపి ఘనవిజయం సాధించడంతో కుల్కచర్ల బిజెపి పార్టీ మండలాధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు సంబురాలు చేసుకున్నాయి. ప్రధాన చౌరస్తాలో పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాదరావు మాట్లాడుతూ.. అన్ని రాష్ట్రాలలో నరేంద్రమోడీ అభివృద్ధిచూసి ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకరావడం చాలా ఆనందంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వార్వల ఆంజిలయ్య, ఉపసర్పంచ్ విజయ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్, సీనియర్ నాయకులు కటన్‌పల్లి ఆంజిలయ్య, హరికృష్ణ, ఉపాధ్యక్షులు కొండ ఆంజనేయులు, ఎస్సి మోర్చా అధ్యక్షులు ఆంజనేయులు, ఎస్‌టి మోర్చా నాయకులు హనుమంతు, రాంచంద్రయ్య, శంకర్‌నాయక్, లాలు, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సమస్యల వెల్లువ

-పాల్గొన్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్‌రెడ్డి



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 4, ప్రభాతవార్త:

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలు వెల్లువెత్తాయి. ఈ ప్రజావాణిలో 74దరఖాస్తులు వివిధ సమస్యలపై అందగా వీటిలో ఎక్కువగా భూసమస్యలు, డబుల్‌బెడ్‌రూమ్స్, పెన్షన్లు, మున్సిపల్ సమస్యలపై ఆర్జీలు ఎక్కువగా చేసుకున్నారు. ఇతరసమస్యలపై కూడా దరఖాస్తులు, ఫిర్యాదులు, వినతిపత్రాలు అందజేశారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని పలుప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్‌రెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో, అదేవిధంగా నేరుగా కూడా వారు మాట్లాడారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వారితో పాటు వివిధశాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన శ్రీకట్టమైసమ్మ జాతర

-పాల్గొన్న ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, ప్రముఖులు



జాతరలో ఎమ్మెల్యే సిహెచ్.మల్లారెడ్డి, ఆలయకమిటీ ఛైర్మన్ వంగ భూమిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తుల దృశ్యం

శామీర్‌పేట, మే 4, ప్రభాతవార్త:

శామీర్‌పేట పెద్దచెరువు కట్టమైసమ్మ అమ్మవారి జాతర సోమవారం ఘనంగా కన్నులపండువగా జరిగింది. జాతరసందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శ్రీకట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. సోమవారం శామీర్‌పేట పెద్దచెరువు కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వంగ భూమిరెడ్డి ఆధ్వర్యంలో కమిటీ పాలకవర్గం నర్ల రమేశ్, డి.బాల్‌రాజ్‌గౌడ్, మరికొందరు సభ్యుల, గ్రామపెద్దల సమక్షంలో జాతర ఘనంగా జరిగింది. జాతరను పురస్కరించుకుని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్.మల్లారెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని పూజలుచేశారు. ఎమ్మెల్యేతోపాటు మాజీ ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మాజీ జడ్పిటిసి ఎం.అనితలాలయ్య, పలువురు నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, డి.బాబు, ఎం.ఐలయ్యయాదవ్, జి.విష్ణు, ఎం.లాలయ్య, మేడ్చల్ జిల్లా డిసిసి మాజీ అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, ఆయనతోపాటు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, రాజు, ఆనంద్, పలువురునాయకులు పాల్గొన్నారు. అనంతరం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌తో పాటు మేడ్చల్ ఎఎంసి ఛైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, శామీర్‌పేట మాజీ ఎంపిటిసి డి.సాయిబాబు, మాజీసర్పంచ్ బి.కిషోర్‌యాదవ్, నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, వి.అశోక్, వంగ నర్సింహ్మారెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, వై.శంకర్‌గౌడ్, ఎం.అంజనేయులు, వివిధపార్టీల నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయంవద్ద రంగం భవిష్యవాణి కార్యక్రమం, గావ్ పట్టటం, సర్వ్‌గంప ఊరేగింపు, గంగతెప్ప కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శామీర్‌పేట పెద్దచెరువు కట్టమైసమ్మ ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## ప్రజాసమస్యలను పరిష్కరిస్తేనే ప్రజావాణికి సార్థకత

-అదనపు కలెక్టర్ కె.వెంకటచారి



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ కె.వెంకటచారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 4, ప్రభాతవార్త:

ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజావాణికి సార్థకత ఉంటుందని జిల్లా అదనపుకలెక్టర్(రెవెన్యూ) కె.వెంకటాచారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజవాణిలో జిల్లా అదనపు కలెక్టర్‌లు కె.వెంకటాచారి, ఇంచార్జి డిఆర్‌ఓ రాజేశ్వర్, జడ్పి సిఈవో సుధీర్‌లు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ కె.వెంకటాచారి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జవాబుదారీతనంతో అధికారులు పనిచేయాలనే ఉద్దేశ్యంతో డివిజన్ స్థాయిలో ప్రజావాణిని నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో తాండూర్, వికారాబాద్‌లలో నిర్వహించే ప్రజావాణిలో డివిజన్‌స్థాయి అధికారులు పాల్గొనేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిఆర్డీఏ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిటిడిఓ కమలాకర్‌రెడ్డి, డిఎస్సీడిఓ జైపాల్‌రెడ్డి, డిబిసిడిఓ మాధవరెడ్డి, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్‌కు ప్రత్యేక ప్రాధాన్యం

-ప్రకృతిపరమైన సాగు చేపట్టాలి

-అగ్రీలో విప్లవాత్మక మార్పులు

-తాండూరు సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

యాలాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని రాష్ట్రవ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్‌హయాంలో రైతన్నల సంక్షేమం కోసమే పాటుపడుతున్నట్లు చెప్పారు. రైతులు అధిక లాభాలు ఇచ్చే ఆయిల్ పామ్ పంటపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ పంట మార్కెటింగ్ కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. సోమవారం తాండూరు నియోజకవర్గంలో ప్రజాపాలన - ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యటించిన మంత్రి ఇక్కడ ఏర్పాటుచేసిన రైతువారోత్సవాలసభలో మాట్లాడారు. రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలు బాగుండేందుకు సేంద్రియ ఎరువులతో సాగుచేపట్టాలని సూచించారు. పామ్ ఆయిల్ కొనుగోలుకు మార్కెటింగ్ సదుపాయం కల్పించామని తెలిపారు. వికారాబాద్‌జిల్లా రైతులు ఈపంటపై ఆసక్తిచూపిస్తున్నారని చెప్పారు. సరైన ధరలు కల్పించేలా చొరవతీసుకుంటామని ఉద్ఘాటించారు. చేవెళ్ల-ప్రాణహిత, పాలమూరు-రంగారెడ్డి సాగునీటి పథకాలు సాధించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి గట్టి కృషిచేస్తున్నారని మంత్రి వెల్లడించారు. ప్రాణహితకోసం ఎల్లుండి సిఎం మహారాష్ట్రకు వెళుతున్నారని తెలిపారు. ఈ పథకాల వల్ల రంగారెడ్డి జలాలు సస్యశ్యామలంచేయడమే ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. కేంద్రప్రభుత్వం తెలంగాణపై సవతిప్రేమ చూపిస్తున్నదని ఆరోపించారు. రాష్ట్రాలను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉన్నా, పెద్దగా దృష్టి సారించడం లేదన్నారు. రైతుల వ్యవసాయ ఉత్పత్తులపై మద్దతుధరల కల్పనలో కేంద్రం వెనకంజవేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోనే ఎఫ్‌సిఐ, నాఫెడ్, సిసిఐ వంటి కొనుగోలుసంస్థలను ఏర్పాటుచేయగా ప్రస్తుతం కేంద్రప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేస్తున్నదని తుమ్మల ఆందోళన వ్యక్తంచేశారు. తాండూరులో కంది బోర్డు ఏర్పాటుపై సరైన అవగాహన తర్వాత చర్యలు చేపడతామని చెప్పారు. రైతులకు యూరియా అందకుండా కేంద్రం దోబూచులాట ఆడుతోందని విమర్శించారు. ఇక్కడకు పంపించాల్సిన యూరియాను ఉత్తరాది రాష్ట్రాలకు తరలిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దానివల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. రామగుండం యూరియా ఉత్పత్తికేంద్రంవద్ద ఆందోళన చేపడతామని మంత్రి హెచ్చరించారు. ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి, గతంలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యత లభించనందున కుదేలైందని అన్నారు. రైతులు పంటమార్పిడి విధానం అవలంబించాలని సూచించారు. తాండూరు మార్కెట్ యార్డు విస్తరణకు సరిపడా నిధులు ఇవ్వాలని కోరారు.

కార్యక్రమంలో వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్రమోహన్, కలెక్టర్ దీపక్ తివారీ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కార్పొరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత, ఆత్మ ఛైర్మన్ శంకర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ నర్సింహులు, అంజయ్య, మాధవరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ నీరజ, పిఎసిఎస్ మాజీఛైర్మన్ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు టిజి మొబైల్ ఆర్గానిక్ యాప్‌ను ప్రారంభించారు. రైతులు ఏర్పాటుచేసిన వివిధ స్టాళ్లను మంత్రి, ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పరిశీలించారు.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి లయన్స్‌క్లబ్‌లు సహకరించాలి

-రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు





రాష్ట్రమంత్రి డి.శ్రీధర్‌బాబును సన్మానించి అభినందించిన మల్టిపుల్ ఛైర్మన్ తదితరుల దృశ్యం

శామీర్‌పేట, మే 4, ప్రభాతవార్త:

విద్య, వైద్య రంగాల అభివృద్ధికి లయన్స్ క్లబ్‌లు సహకరించాలని, సమాజాభివృద్ధిలో లయన్స్ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు సూచించారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని అంతాయిపల్లి సమీపంలో ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్‌హాల్‌లో లయన్స్ మల్టిపుల్ జిల్లా దశమ వార్షికోత్సవ సభలు ఈ నెల 3,4తేదీల్లో లయన్ మల్టిపుల్‌కౌన్సిల్ ఛైర్మన్ లయన్ టి.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సమాజంలోని అవసరాలను ఆదుకోవటంలో నిస్వార్థసేవలకు నిలువెత్తు నిదర్శనంగా ఉన్న లయన్స్‌క్లబ్‌లు నిలుస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధతో కృషి చేస్తున్న విద్యా వైద్య రంగాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. తనతండ్రి దివంగత నాయకులు శ్రీపాదరావుతో కలిసి లయన్స్‌క్లబ్ సమావేశాల్లో పాల్గొనటం జరిగిందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో లయన్స్ సేవలు వృద్ధిచెందటానికి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. లయన్ సేవాకేంద్ర భవన సముదాయం నిర్మాణానికి కావలసిన భూమి సిఎంతో మాట్లాడి ఇప్పిస్తానని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కృషిచేస్తున్న విద్య, వైద్య రంగాల అభివృద్ధికి తమ తమ ప్రాంతాల్లో లయన్స్ చేయూతనివ్వాలన్నారు. మంత్రి శ్రీధర్‌బాబును పూర్వ మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్మన్ లయన్ గుర్రం శ్రీనివాస్‌రెడ్డి పరిచయంచేయగా, పూర్వ ఇంటర్‌నేషనల్ డైరెక్టర్ లయన్ ఆర్.సునీల్‌కుమార్ మంత్రి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మొదటి రోజు జరిగిన కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ 11వ ఛైర్మన్‌గా 320డి జిల్లా గవర్నర్ లయన్ ఎ.అమర్‌నాథ్‌రావు, వైస్‌ఛైర్మన్‌గా 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ డా.చంద్రశేఖర్, ఆర్య, కార్యదర్శిగా 320జి జిల్లా గవర్నర్ లయన్ ఎస్.కోదండరామ్, కోశాధికారిగా 320సి జిల్లా గవర్నర్ లయన్ కె.ఇన్నారెడ్డి ఎన్నికయ్యారు. ఫోరంపూర్వ ఛైర్మన్ జి.ఆర్.సూర్యరాజ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబును పలువురు సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు లయన్స్ పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్పీకర్



కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

ధారూర్, మే 4, ప్రభాతవార్త:

రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించి, ప్రతి గింజను కొనుగోలుచేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం ధారూర్ మండల పరిధిలోని గట్టేపల్లిగ్రామంలో హరిదాసుపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలుకేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సాజిదాబేగం, ఎంపిఓ సఫీ ఉల్లాఖాన్, సిఈఓ రవి, మండల పార్టీ అధ్యక్షులు మాన్సింగ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మి, మాజీ జడ్పిటిసి రాములు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు బాబాఖాన్, బుజయ్యగౌడ్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు అమర్‌పటేల్, పంచాయతీ కార్యదర్శి మహబూబ్, ఎఈఓ సంతోష్, వివిధగ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతులు ప్రభుత్వ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక నాయకులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

## ఆలయ విస్తరణ పనులు పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ

-ఈనెల 8న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన

-ఆలయ పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ



మ్యాప్‌ను పరిశీలిస్తున్న సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ

కొడంగల్, మే 4, ప్రభాతవార్త:

కొడంగల్ పట్టణంలోని బాలాజీనగర్‌లో వెలసిన శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణ (విస్తరణ) పనులను తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఎండోమెంట్ కమిషనర్ హన్మంత్‌రావు సోమవారం పరిశీలించారు. ఈనెల 8న శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలయ పునఃనిర్మాణానికి భూమిపూజ చేయనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయి అధికారులతోపాటు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న విస్తరణపనులను పరిశీలించారు. పనులుజరుగుతున్న తీరుపై జిల్లా అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. పనుల్లో వేగంపెంచాలని అధికారులను ఆదేశించారు. శ్రీవారి దైవికకార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. ఈవిషయంలో అధికారులు, పోలీసులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

**రూ.110కోట్లతో ఆలయ పునఃనిర్మాణం...**

కొడంగల్ శ్రీమహాలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని రూ.110కోట్ల వ్యయంతో అభివృద్ధిచేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో వైఖానస ఆగమశాస్త్రోక్తంగా నిర్మాణ పనులు చేయనున్నారు. రెండేళ్ళలోపు విస్తరణ, అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు కృషిచేస్తున్నారు. సంప్రదాయ నిర్మాణ శైలిని కాపాడుతూ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దేవాదాయశాఖ ఉన్నతాధికారులు, వాస్తునిపుణులు, ఆలయ నిర్మాణ స్తపతులు, ఆలయ నిర్మాణ శిల్పులు భవిష్యత్తు ఆలయానికి రూపకల్పన చేశారు. ఆలయాన్ని విస్తరించి మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. తిరుమల తిరుపతి తరహాలో ప్రధాన ఆలయం, అమ్మవార్ల ఆలయాలు, ఉప ఆలయాలు, మాడవీధులు, క్యూలైన్, కళ్యాణమంటపం, కళ్యాణకట్ట, పూజా మందిరాలు, వసతి గదులు, స్నానఘట్టాలు, మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్, పుష్కరిణి, ప్రసాదం కౌంటర్లు తదితరవాటికి నూతన భవనాలు నిర్మించనున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నందారం ప్రశాంత్, ఆలయ ఈఓ రాజేందర్‌రెడ్డి, ఎండోమెంట్, ఆర్ అండ్ బి, విద్యుత్, హౌసింగ్, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాంపల్లిలో రెచ్చిపోతున్న దొంగలు

కీసర, మే 4, ప్రభాతవార్త:

కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాంపల్లి శ్రీనివాసనగర్ కాలనీలో దొంగతనం జరిగినట్లు సిఐ అర్కపల్లి ఆంజనేయులు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఏడుతులాల బంగారం, 60వేల రూపాయల నగదు దొంగతనం జరిగిందని తెలిపారు. ఇంటి యజమాని భద్రినాథ్ శేఖర్ మాట్లాడుతూ కీసర సర్కిల్ పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో తన అత్తమ్మ ఇంటికి దుర్గమ్మపండుగకు పోయి వచ్చేసరికి గేటుతాళం తీసి ఉందన్నారు. ఇంటితలుపులు పగులగొట్టి బీరువాతాళాలు పగులగొట్టి చిందరవందరచేసినట్లు తెలిపారు. ఈమేరకు కీసర పోలీసులు కేసును నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పట్ట పగలు.. డివైడర్ ఎక్కి..

-ఇనోవా వాహనానికి తృటిలో తప్పిన ప్రమాదం

-స్వల్పగాయాలతో బయటపడ్డ డ్రైవర్

నందిగామ, మే 4, ప్రభాతవార్త;

నందిగామ మండలకేంద్రంలో 44వ బైపాస్ జాతీయ రహదారిపై సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇనోవా కార్ డ్రైవర్ ప్రవీణ్ (27) త్రుటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. గంగాధర్‌పల్లి నుండి కొత్తూరుకు మితిమీరినవేగంతో వస్తున్న ఇనోవాకారు మార్గం మధ్యంలో నందిగామ భారత పెట్రోల్‌బంకు వద్ద డివైడర్‌ను ఢీకొని నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న బెలూన్స్ తెరుచుకొని త్రుటిలో ప్రాణాపాయం నుండి ప్రవీణ్ బయటపడ్డాడు. ప్రమాదంలో కారు ముందుభాగం పూర్తిగా ధ్వంసం అయింది. మితిమీరినవేగం, పైగా నిద్రమత్తులో ఉండడంతో వల్లే ప్రమాదానికి దారితీసి ఉండవచ్చునని ప్రవీణ్ కుటుంబసభ్యులు, సంఘటన ప్రదేశంలోని ప్రత్యక్షసాక్షులు తెలిపారు.

## మత్తులో మృత్యుకేళి

-రాంగ్ రూట్‌లో దూసుకొచ్చిన కారు..

-ఇద్దరికి తీవ్ర గాయాలు

ధారూర్, మే 4, ప్రభాతవార్త:

తాగిన మైకం ఒకరి కళ్లు కప్పితే, అది ఇద్దరు అమాయకుల ప్రాణాల మీదకు తెచ్చింది. నిబంధనలను బూట్ల కింద తొక్కి, అతివేగంతో రాంగ్‌రూట్‌లో దూసుకొచ్చిన ఓ కారు డ్రైవర్ సృష్టించిన భీభత్సం రెండు కుటుంబాల్లో తీరని ఆవేదన నింపింది. శనివారంరాత్రి ధారూరు శివారులో చోటుచేసుకున్న ఈ ప్రమాదఘటన స్థానికంగా కలకలంరేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరునుండి వస్తున్న కారుడ్రైవర్ ద్వావరి జయవర్ధన్ రెడ్డి మద్యంమత్తులో విచక్షణకోల్పోయి వాహనాన్ని నడిపాడు. ధారూర్ శివారులోకి రాగానే కారును రాంగ్‌రూట్‌లోకి మళ్లించి ఎదురుగావస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ధాటికి బైక్‌పై ప్రయాణిస్తున్న రుద్రారం గ్రామానికి చెందిన బంటు వెంకటయ్య, అతనిబావ పాండులు గాలిలో ఎగిరి రోడ్డుపై పడ్డారు. ఈ ప్రమాదంలో వారిద్దరికీ తీవ్రంగా రక్తగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ జయవర్ధన్‌రెడ్డి మద్యం సేవించి ఉండటమే కాకుండా, రాంగ్‌రూట్‌లో అతివేగంగా రావడమే ఈ అనర్థానికి కారణమని ఎస్ఐ రాఘవేందర్ నిర్ధారించారు. బాధితుడు వెంకటయ్య తండ్రి కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు. రోడ్డు నిబంధనలను గాలికొదిలేసి ఇతరుల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటివారిపై కఠినచర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజావాణి దోహదం


అధికారులతో కలిసి ప్రజావాణిలో పాల్గొన్న జెడ్సీ సత్యనారాయణ

చాంద్రాయణగుట్ట, మే 4, ప్రభాతవార్త : బస్తీ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి దోహదపడుతుందని జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ కె.సత్యనారాయణ తెలిపారు. నర్కిపూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వారు పేర్కొన్న సమస్యలను సావధానంగా విన్నారు. టౌన్ ప్లానింగ్-1, పారిశుధ్యం -1, ఇంజనీరింగ్ -1 కలిపి మొత్తం మూడు అర్జీలను అందుకున్నారు. ఈ సందర్భంగా జెడ్సీ సత్యనారాయణ మాట్లాడుతూ మలక్‌పేట్, సంతోష్‌నగర్, మూసారాంబాగ్, యాకుత్‌పురా, చార్మినార్ సర్కిళ్లకు చెందిన ప్రజలు తమ బస్తీల సమస్యలను నేరుగా ప్రజావాణిలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో యుబిడి డిప్యూటీ డైరెక్టర్ దేవజ, ఎఎంసి రాజారావు, హెచ్ఓ కృష్ణ, సీనియర్ అసిస్టెంట్లు హమీద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జహనుమారోడ్డులో మజ్లిస్ మజ్జిగ శిబిరం


బాటసారులకు చల్లటి మజ్జిగను పంపిణీ చేస్తున్న మజ్లిస్ నేతలు

చాంద్రాయణగుట్ట, మే 4, ప్రభాతవార్త : మండుతున్న ఎండల నుండి ప్రజలకు కాస్త ఉపశమనం కల్పించేందుకు మజ్లిస్ పార్టీ నేతలు శనివారం చల్లటి మజ్జిగ పంపిణీ శిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు బహదూర్‌పురా శాసనసభ్యులు మొహమ్మద్ ముబీన్ పర్యవేక్షణలో జహనుమా రోడ్డులో బాటసారులకు, వాహనదారులకు, స్థానికులకు చల్లటి మజ్జిగను అందించారు. ఆమార్గంలో రాకపోకలు సాగించే అనేక మంది మండుటెండలో మంచినీటి దప్పికను తీర్చుకునేందుకు చల్లటి మజ్జిగను తాగారు. మజ్లిస్ నేత మహ్మద్ మేరాజ్ మాట్లాడుతూ ప్రతియేడు ఎండాకాలంలో చల్లటి మజ్జిగ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వందలాది మంది ఎంతో ఇష్టంగా మజ్జిగను సేవిస్తున్నారన్నారు. ఇది ఎంతో పుణ్యకార్యంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ నేతలు షర్ఫు, ఫైసల్, అబిద్, సమీర్, ఖాసిం, మహ్మద్ ఎజాజ్, మాము, మహ్మద్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సనత్‌నగర్‌లో బిజెపి శ్రేణుల విజయోత్సవాలు


బేగంపేట బీజేపీ కార్యాలయం వద్ద సంబరాలు చేసుకుంటున్న మర్రి పురూరవరెడ్డి.

బేగంపేట మే 4,ప్రభాతవార్త

ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అద్భుతమైన ప్రదర్శన కనబర్చడంతో బేగంపేట మెటల్ ఎంటర్‌ప్రైజెస్ లోని సనత్‌నగర్ నియోజకవర్గం బీజేపీ కార్యాలయం వద్ద బీజేపీ యువ నాయకులు మర్రి పురూరవా రెడ్డి నేతృత్వంలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి బాణాసంచా కాల్చి,స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.ప్రధాని నరేంద్రమోదీ,కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా నాయకత్వాన్ని కొనియాడుతూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మర్రి పురూరవారెడ్డి కార్యకర్తలకు మిఠాయిలు తినిపించారు.దేశ వ్యాప్తంగా మరో మారు మోదీ,అమిత్ షా ల నేతృత్వానికి మద్దతు లభిస్తుందని ఈ ఎన్నికల ఫలితాలు రుజువు చేస్తున్నాయని పురురవారెడ్డి అన్నారు.ఈ ఫలితాల జోష్‌తో కార్యకర్తలు కొత్త ఉత్సాహంతో ఉన్నారని,పరేడ్ మైదానంలో జరిగే ప్రధాని సభను కూడా భారీ విజయ వంతం చేస్తామని పురురవారెడ్డి అన్నారు.ఈ వేడుకలలో మహేష్‌కుమార్ ముదిరాజ్,సంధ్యలక్ష్మి,లోహిత్,బాబు రావు,గుంటి సత్యనారాయణ,కిరీట,మంచాల గోపి,వికాస్,గోపి శ్రీనివాస్,కె.నరేష్,పిట్ల శ్రీనివాస్,శ్రవణ్,సగత్ వాళ్ల వంశీ,ప్రమోద్, దుర్గేశ్,విశాల్, రాజ్‌కుమార్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతృమూర్తి గొప్పతనాన్ని చాటేందుకు 'దేశవ్యాప్త యాత్ర'


దేశవ్యాప్త యాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రవీణ్‌పబ్బా, ఆదినారాయణ తదితరులు

సైఫాబాద్, మే 4 ప్రభాతవార్త: లోక కళ్యాణార్థం శ్రీమాతా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రవీణ్‌పబ్బా (కాలభైరవ గాయిత్రి ఉపాసకులు) మాతృమూర్తి గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని, మాతృప్రేమ విలువలను దేశవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు 'దేశ వ్యాప్తంగా యాత్ర' చేపట్టారు. ఈ యాత్ర సోమవారం నాడిక్కడ మాతృదేవోభవ సత్సంగ్ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రజల్లో ఐక్యమత్యాన్ని, విశ్వశాంతిని పెంచి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ దేశ వ్యాప్తంగా యాత్రను చేపట్ట డం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా చేపడుతున్న ఈ యాత్రలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధిగా పాల్గొన్న ఆదిలీలా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డా. ఆదినారాయణ మాట్లాడుతూ ఈ యాత్ర లో పాల్గొనే వారందరికి తమ సంస్థ పూర్తిగా సహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంకె ఫౌండేషన్ అధ్యక్షుడు మణికంఠ, మా తృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.బి.శ్రీధర్ తదితరు లు పాల్గొన్నారు. ఈ నాలుగ సంస్థల ఆధ్వర్యంలో ఈ యాత్రను నిర్వహిస్తున్నామని ప్రవీణ్‌పబ్బా, ఆదినారాయణ చెప్పారు.

## రైల్వేలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎఐవైఎఫ్ నాయకులు

సైఫాబాద్, మే 4 ప్రభాతవార్త: రైల్వే శాఖలో పోస్టుల సంఖ్యను 2 శాతానికి తగ్గించడాన్ని వ్యతిరేకిస్తూ, ఖాళీగా ఉన్న లక్షలాది పోస్టులను భర్తీ చేయాలని ఎఐవైఎఫ్ డిమాండ్ చేసింది. ప్రధాని నరేంద్రమోదీ ఏడాదికి రెండు కోట్లు ఉదోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి 2 శాతం ఉద్యోగాలను తగ్గించడం అన్యాయమని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరి ధర్మంద్రే విచారం వ్యక్తం చేశారు. సోమవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వారు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రధాన మంత్రి, రైల్వే శాఖ మంత్రికి పోస్ట్ కార్డు, ఈ మెయిల్స్ ఉద్యమాన్ని చేపడుతున్నామని, 8వ తేదీన సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంను ముట్టడించి ధర్నా చేపడతామన్నారు. రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న 2.75 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, 2 శాతం ఉద్యోగాల కోతను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : ఎమ్మెల్యే తలసాని

బేగంపేట మే4,ప్రభాతవార్త

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు.సోమవారం సికింద్రాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సనత్‌నగర్ నియోజకవర్గం పరిధి లోని 89మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి(62), షాదీముబారక్(27) ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వాటి అమలును మరిచారని అన్నారు.ఆడబిడ్డ పెండ్లి అంటే ఆర్థికంగా ఎంతో భారంగా ఉన్న పరిస్థితుల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈ కార్యక్రమం కింద ఒక్కో లబ్దిదారుడి కుటుంబానికి లక్ష 116లు ఆర్థిక సహాయం అందించారని గుర్తు చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో అదనంగా తులం బంగారం ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా నేటికీ ఒక్కరికైనా తులం బంగారం ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు.లబ్దిదారులు తులం బంగారం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇదే కాకుండా మహిళలకు నెలకు రూ 2500లు పెన్షన్ పెంచుతామన్న హామీలను కూడా అమలు చేయకుండా ప్రజలను దారుణంగా మోసం చేసారని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేసి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పాండు నాయక్,మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి మల్లిఖార్జున్ గౌడ్,టి.మహేశ్వరిశ్రీహరి,నాయకులు అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్,గుర్రం పవన్‌కుమార్ గౌడ్,టి.శ్రీహరి, శ్రీనివాస్ గౌడ్,నరేందర్,ఆకుల హరికృష్ణ, మహేష్‌యాదవ్, ఆరీఫ్,చంద్రప్రకాష్, నాగభూషణం, శాంతికుమార్, నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.


షాదీముబారక్ ఆర్థిక సహాయం చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలసాని.

# జూబ్లీహిల్స్ ఠాణాను సందర్శించిన కమిషనర్

**- పోక్సో కేసులో కస్టడీలో ఉన్న నిందితుడి విచారణ**

జూబ్లీహిల్స్, మే 4, ప్రభాతవార్తః

నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ సోమవారం జూబ్లీహిల్స్ ఠాణాను సందర్శించారు. సంపన్న కుటుంబాలకు చెందిన బాలికలను, యువతులను ప్రేమ పేరుతో మోసం చేసి డబ్బులు కాజేసిన కోడూరి చంద్రశేఖర్ ఆజాద్ అలియాస్ అర్జున్(28)ను ఇటీవల పలు కేసుల్లో జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆజాద్‌ను విచారించేందుకు కోర్టు నాలుగు రోజులు అనుమతినివ్వడంతో అతన్ని జూబ్లీహిల్స్ ఠాణాకు తరలించి విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే మరిన్ని మౌఖిక ఫిర్యాదులు నేరుగా కమిషనర్‌కు అందినట్లు తెలుస్తుంది. దీంతో ఆజాద్‌ను విచారించేందుకు కమిషనర్ నేరుగా ఠాణాకు రావడమే కాకుండా అతన్ని విచారించినట్లు తెలుస్తుంది. దీనికితోడు గతంలో పోక్సో కేసు నమోదైన కేసును పరిశీలించడమే కాకుండా ఆయా కేసుపై సైతం విచారించారు. పోక్సో కేసులో అరెస్ట్ అయ్యి బయటకు వచ్చిన నిందితుడిపై ఎందుకు దృష్టి సారించలేదనే అంశంపై విచారించినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా చంద్రశేఖర్ ఆజాద్‌పై రెండు కేసులు నమోదవ్వగా మరింత మంది యువతులు సైతం అతని వలలో పడినట్లు తెలుస్తుంది. కొందరు మహిళలు, యువతుల కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకురావడంతో విచారించినట్లు తెలుస్తుంది. నిందితుడు కారు కొనుగోలు చేయడంతోపాటు విలాసవంతమైన జీవితానికి అలవాటుపడటంతో అందుకు సంబంధించిన డబ్బులు అతను ఎలా సమకూర్చుకున్నాడనే అంశంపై విచారంచారు. అతని ఫోన్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకొని పరిశీలించిన పోలీసులకు పలు కీలక అంశాలు, కొన్ని ఫొటోలు, కొందరు యువతులతో చాటింగ్ చేసిన వివరాలు, ఇన్‌స్టాలో సందేశాలను ఇప్పటికే గుర్తించారు. వాటిపై అతన్ని విచారిస్తున్నారు. కమిషనర్ సైతం ఈ అంశాలన్నింటి మీద దృష్టి పెట్టిన ట్లు తెలుస్తుంది. నిందితుడిని కూలంకశంగా విచారిం చాలని, అన్ని వివరాను సేకరించాలని, అవసరమైతే మరోసారి కస్టడీ పిటిషన్ వేయాలని సూచించినట్లు తెలుస్తుంది.

## కార్మికుల హక్కులను కాపాడే బాధ్యత కార్మిక సంఘాలదే

**: మాజీ డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్యామ్‌సుందర్ జాజు**

హైదరాబాద్, మే 4,ప్రభాతవార్త

న్యాయమైన వేతనం, సామాజిక భద్రత, సురక్షితమైన పని కల్పించడం వంటి కార్మికుల హక్కులను కాపాడే బాధ్యత కార్మిక సంఘాలదేనని రంగారెడ్డి జిల్లా మాజీ డిప్యూటీ కమీషనర్ అఫ్ లేబర్ శ్యామ్ సుందర్ జాజు పేర్కొన్నారు.సోమవారం నారాయణగూడ, ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యాలయంలో ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శ్యామ్ సుందర్ జాజు పదవి విరమణ సభ ఘనంగా జరిగింది. ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆర్.డి. చంద్ర శేఖర్, వై. నాగన్న గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ యాదవ్, విఎస్టి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎల్.డి. పాల్, ఆర్టీసీ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. అబ్రహం తదితరులు శ్యామ్ సుందర్ జాజు కు శాలువాలు, పూలమాలలు వేసి, మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్.డి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ దేశ పురోగతికి కార్మికులే వెన్నెముక అని నమ్మి శ్యామ్ సుందర్ జాజు అనేక కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేసాడని గుర్తు చేసారు. వై. నాగన్న గౌడ్ మాట్లాడుతూ కార్మిక సంఘాలతో కలసి కార్మికుల హక్కులు, భద్రత, సంక్షేమాన్ని పెంపొందించే అనేక కార్యక్రమాలను శ్యామ్ సుందర్ జాజు నిర్వహించాడని తెలిపారు.


డిప్యూటీ లేబర్ కమీషనర్ శ్యామ్‌సుందర్ జాజు పదవి విరమణ సభలో పాల్గొన్న ఆర్.డి.చంద్రశేఖర్, వై. నాగన్న గౌడ్,విజయ్ కుమార్ యాదవ్,ఎల్.డి.పాల్, జి. అబ్రహం తదితరులు

విజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కార్మిక శాఖ అధికారిగా శ్యామ్ సుందర్ జాజు చర్చల ద్వారా యజమానులు, కార్మికుల మధ్య న్యాయమైన సామూహిక ఒప్పందాలకు కృషి చేసాడని చెప్పారు. శ్యామ్ సుందర్ జాజు స్పందించి పదవీ విరమణ చేసిన వారి పనిని లేదా సహకారాన్ని గుర్తించి ఐ.ఎన్.టి.యు.సి తన పదవీ విరమణ వీడ్కోలు సభ నిర్వహించడం చాల సంతోషం కలిగించిందన్నారు. కార్మిక శాఖ అధికారిగా కార్మిక చట్టాలు, పారిశ్రామిక వివాదాలు మరియు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేసినందుకు గర్విస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం.ఈ.ఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పరశురామ్, ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. మల్లేష్ గౌడ్, హెచ్.ఏ.ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీకేలో త్యాగరాజ స్వరార్చన

**చిక్కడపల్లి మే 4 ( ప్రభాతవార్త ) :** బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం సోమవారం భక్తిభావంతో పులకించిపోయింది. సద్గురు త్యాగరాజ స్వామి 259వ జయంతి ఉత్సవాలు ఇక్కడ అత్యంత వైభవంగా నిర్వహించారు. నాగసుధ చల్లా, స్రవంతి పెద్దిరెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నాగసుధ చల్లా నేతృత్వంలో చిన్నారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రముఖ సంగీత విద్వాంసురాలు డాక్టర్ ఎం.వి. కమల రమణి తన శిష్యబృందంతో కలిసి త్యాగయ్య పంచరత్న కృతులను భక్తిశ్రద్ధలతో ఆలపించారు. అనంతరం వివిధ కళాకారులు త్యాగరాజ స్వామి కీర్తనలను సుమధురంగా గానం చేసి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. వయలిన్‌పై ఫణిబాల, మృదంగంపై సుసర్ల శర్మ అందించిన వాయిద్య సహకారం కచేరీకి మరింత వన్నె తెచ్చింది. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులను, కళాకారులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సంగీత ప్రేమికులు, కళాకారులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## భారతీయ సంస్కృతిలో నాట్యానికి విశిష్ట స్థానం

**చిక్కడపల్లి మే 4 ( ప్రభాతవార్త ) :**

భారతీయ సంస్కృతిలో నాట్యానికి విశిష్ట స్థానం ఉందని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రపంచ నృత్య దినోత్సవం స్ఫూర్తి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ , అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. ఇ. ఎస్. సూర్యనారాయణ మాస్టర్ , డైరెక్టర్ , కొరియోగ్రాఫర్ ఇ. సూర్యతేజ సుబ్రాంత్ మాస్టర్ ఆధ్వర్యంలో స్ఫూర్తి నేషనల్ మెగా డాన్స్ ఫెస్ట్ 2026 జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికితీయడంలో స్ఫూర్తి అకాడమీ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నృత్య రంగంలో విశేష కృషి చేసిన నాట్య గురువులకు నాట్య గురు రత్న అవార్డులు, నాట్య కళాకారులకు నటరాజ మెమెంటో, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అదే విధంగా పిల్లలను నాట్య కళారంగంలో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు గౌరవ ఆత్మీయ సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో పి. ఉమా శంకర్ రెడ్డి, డాక్టర్ కె. యాదయ్య గౌడ్, డాక్టర్ జక్కా సుధాకర్, యోగ గురు డాక్టర్ ఎస్. కోటేశ్వర రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ వేడుకల్లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నాట్య కళాకారులు తమ ప్రదర్శనలతో అలరించారు.

## రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా రవీందర్



**అత్తాపూర్ మే4 ,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ (ఎస్ఎఓ)గా కే రవీందర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం మెహదీపట్నం నానల్ నగర్ చౌరస్తాలో గల రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్సీ కార్యాలయంలో కే రవీందర్ ఎస్ఏఓగా పదవి బాధ్యతలు స్వీకరించారు. విద్యుత్ టిజీఎస్పీడీసీఎల్ అకౌంట్స్ ఆఫీస్ సరిగా పనిచేస్తున్న కే రవీందర్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా పదోన్నతి పొందాడు పదోన్నతి పొందిన కే రవీందర్ రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్ఏవోగా పోస్టింగ్ ఇచ్చారు. ఎస్ ఏ ఓ గా పదోన్నతిపై బాధ్యతలు స్వీకరించిన కే రవీందర్ ను విద్యుత్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ ఏ ఓ రవీందర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో విద్యుత్ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మేడి రమేష్ , టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు ఆనంద్ , వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహులు , ప్రధాన కార్యదర్శి బీచ్ పల్లి , రాజేంద్రనగర్ సర్కిల్ రీజినల్ సెక్రటరీ ఎం యాదయ్య , జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఉద్యోగులు సురేష్, తదితరులు ఉన్నారు.

### కేదార్‌నాథ్ భక్తులకు హోమద్రవ్యం పంపిణీ

జూబ్లీహిల్స్, మే 4, ప్రభాతవార్తః

ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ స్వామివారిని దర్శించుకునేందుకు లక్షలాది మంది భక్తులు వెళ్తుంటారని అక్కడ నిత్యం నిర్వహించే మహర్షి హోమం ద్రవ్యాన్ని భక్తులకు ఉచితంగా అందజేస్తున్నట్లు శ్రీకృష్ణ చాముండేశ్వరి అనుగ్రహ పీఠాధిపతులు శ్రీకృష్ణ చాముండేశ్వరి తెలిపారు. శ్రీనగర్ కాలనీలోని రుద్రాక్ష వైభవంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామీజి మాట్లాడుతూ కేదారినాథ్ యాత్రకు వెళ్ళే భక్తులు శ్రీనగర్ కాలనీలోని రుద్రాక్ష వైభవం కేంద్రానికి వచ్చి స్వామివారి హోమంలో వినియోగించే మహర్షి హోమ ద్రవ్య ప్యాకెట్‌ను ఉచితంగా తీసుకెళ్ళవచ్చన్నారు. ఈ ద్రవ్య ప్యాకెట్‌ను కేదారినాథ్ చేరిన తర్వాత అక్కడ ఆలయ కమిటీ కార్యాలయంలో అప్పగించాలని ఆయన సూచించారు. ఎంత మంది భక్తులు వచ్చినా తాము ఈ హోమ ద్రవ్య ప్యాకెట్‌ను అందజేస్తామన్నారు. ఎంతో కఠినమైన స్వామి వారి దర్శన ప్రయాణంలో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో అక్కడికి వెళ్తారన్నారు. తాను ఇప్పటికే కేదారినాథ్ యాత్రలో స్వామివారి దివ్య దర్శనాన్ని పొంది తిరిగి వచ్చానని వెల్లడించారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం..

**-ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ సభ్యుడు అప్పలనాయుడు, సినీ నటుడు అక్కినేని నాగార్జున మద్దతు**

**అత్తాపూర్ మే4 ,ప్రభాతవార్త :** ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించే లక్ష్యంతో మిల్లెట్ మార్వెల్స్ ఆధ్వర్యంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఐఐఎంఆర్), న్యూట్రీహబ్ సహకారంతో ఖిరోజుకు ఒక పూట చిరు ధాన్యాల భోజనంఖి జాతీయ మిషన్‌ను రాజేంద్రనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ లో తెలంగాణకు చెందిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. దీని ద్వారా చిరు ధాన్యాల వినియోగంపై ప్రజలలో అవగాహన పెంచడం, ఆరోగ్యకరమైన జీవనశైలికి దారితీసే ఉద్యమంగా రూపుదిద్దడం లక్ష్యం. ఈ మిషన్‌కు ఆంధ్రప్రదేశ్ కు చెందిన లోక్‌సభ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున మద్దతు తెలిపారు. ఆయన ఒక వీడియో సందేశం ద్వారా రోజువారీ ఆహారంలో చిరు ధాన్యాలను చేర్చాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన భారత నిర్మాణానికి దోహదపడే ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన మిల్లెట్ మార్వెల్స్‌ను అభినందించారు. ప్రతి వ్యక్తి ప్రతి ఇంట్లో మిల్లెట్ల వినియోగాన్ని పెంచాలని ఈ వినూత్న కార్యక్రమం పిలుపునిస్తోంది. ఇది భారతదేశ పోషకాహార రంగాన్ని మార్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా చెప్పవచ్చు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి అనుగుణంగా దేశవ్యాప్తంగా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడానికి రూపొందించబడింది.ప్రతిరోజూ ఒక మిల్లెట్ ఆధారిత భోజనాన్ని తమ ఆహారంలో చేర్చుకోవాలని, మిల్లెట్ల ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని, మరో ముగ్గురిని ఈ ఉద్యమంలో భాగస్వాములను చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మిల్లెట్ మార్వెల్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ డాక్టర్ భరత్ రెడ్డి మాట్లాడుతూ రోజుకు కనీసం ఒక భోజనం చిరుధాన్యాలతో తీసుకోవడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీఏఆర్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి, న్యూట్రీహబ్ డైరెక్టర్, సీఈఓ డాక్టర్ జే స్టాన్లే తదితరులు పాల్గొన్నారు.



## హిందూ స్మశాన వాటిక స్థలాన్ని వెంటనే అప్పగించాలి : బిజెపి

నిజాంపేట్, మే 4, ప్రభాతవార్త

నిజాంపేట్ సర్కిల్ పరిధిలో హిందూ స్మశాన వాటిక స్థలాన్ని వెంటనే అప్పగించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు ముందుకు వినతిపత్రం సమర్పించారు. సర్కిల్‌లో సుమారు 4 లక్షల జనాభా ఉండగా, అందులో 80 శాతం పైగా హిందువులే ఉన్నారని, వీరి కోసం 3 ఎకరాల 20 గుంటల భూమిని 2017లోనే కేటాయించినప్పటికీ ఇప్పటివరకు స్వాధీనం చేయలేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బాచుపల్లి, సాయినగర్ కాలనీ, నిజాంపేట్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిసర ప్రాంతాల్లో అంతిమ సంస్కారాల నిర్వహణలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై పక్షపాత ధోరణి ఆరోపణలు చేస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి మద్దతు ఉన్నదని పేర్కొన్నారు.


ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తున్న బిజెపి నాయకులు

బీజేపీ మహిళా నాయకురాలు భార్గవ రెడ్డి, సీనియర్ నాయకులు కాసాని సంతోష్ తదితరుల చొరవతో గత ఆరు నెలలుగా అధికారులు, సిసిఎల్ఏ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఈ ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల నుంచి సానుకూల స్పందన లభించిందని, నెల రోజుల్లో అలాట్‌మెంట్ ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఒకవేళ ఆ గడువులో సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని బీజేపీ నాయకులు హెచ్చరించారు.

## జాతీయ జిమ్నాస్టిక్స్‌లో వైష్ణవి వ్యాస్‌కి స్వర్ణం



స్వర్ణం సాధించి మొదటిస్థానంలో నిలిచిన వైష్ణవి వ్యాస్

హైదరాబాద్,మే 4,ప్రభాతవార్త:

జిమ్నాస్ట్ వైష్ణవి వ్యాస్ స్వర్ణం గెలుచుకుని జాతీయ ఛాంపియన్‌షిప్‌లలో రాణించింది.తెలంగాణలోని గాడియం స్కూల్‌కు చెందిన వర్ధమాన ఎలైట్ జిమ్నాస్ట్ వైష్ణవి వ్యాస్, భువనేశ్వర్ లోని కళింగ స్టేడియంలో 2026 ఏప్రిల్ 25 నుండి మే 3 వరకు జరిగిన జూనియర్ మరియు సీనియర్ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ జాతీయ ఛాంపియన్‌షిప్ 2026-27లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. అసాధారణమైన బలం, కచ్చితత్వం మరియు సంయమనాన్ని ప్రదర్శిస్తూ, ఆమె వాల్టింగ్ టేబుల్‌పై స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుని, దేశంలోని అగ్రశ్రేణి జిమ్నాస్ట్‌లలో ప్రత్యేకంగా నిలిచింది. తన అద్భుతమైన వాల్ట్ ప్రదర్శనతో పాటు, వైష్ణవి బ్యాలెన్సింగ్ బీమ్‌పై ప్రశంసనీయమైన 5వ స్థానాన్ని మరియు ఆల్‌అరౌండ్ విభాగంలో 7వ స్థానాన్ని సాధించింది. ఆమె సాధించిన విజయాలు ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ రంగంలో ఆమె అంకితభావం, నిలకడ మరియు పెరుగుతున్న స్థాయిని ప్రతిబింబిస్తున్నాయి. రాబోయే సంవత్సరాలలో తెలంగాణ నుండి గమనించదగిన ఒక ఉజ్వల ప్రతిభగా ఆమెను నిరూపిస్తున్నాయి.

### డబుల్ ఇంజన్ సర్కార్‌తో వెస్ట్ బెంగాల్ సురక్షితం

**కార్వాన్,మే4(ప్రభాతవార్త)** పశ్చిమ బెంగాల్ వాసుల నమ్మకాన్ని పొందడానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ,కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లు గత కొన్ని సంవత్సరాలుగా చేసిన కృషి ఇప్పుడు ఫలితాన్ని ఇచ్చిదని భారతీయ జనతా పార్టీ అనుబంధ మహిళా మోర్చా లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షురాలు కేంసారం సరళ అన్నారు.ఈ సందర్భముగా కేంసారం సరళ మాట్లాడుతూ...దేశ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ నిర్దేశకత్వంలో రాష్ట్రంలో బీజేపీ పాలన ఉంటే డబుల్ ఇంజన్ సర్కార్ తోనే పశ్చిమ బెంగాల్ సురక్షితంగా, సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర ప్రజలు గట్టి విశ్వాసంతో బిజెపికి పట్టం కట్టారన్నారు.ప్రధాని నరేంద్ర మోడీకి,అమిత్ షాకి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌కి,బీజేపీ పశ్చిమ బెంగాల్ నేత సువేందు అధికారికి ఈ విజయంతో భాగస్వాములైన నాయకత్వానికి కేంసారం సరళ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## కార్వాన్ ఎమ్మెల్యే చొరవతో ఎస్ఎన్డిపి పనులకు మంజూరు


జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌తో కార్వాన్ ఎమ్మెల్యే ..

**కార్వాన్,మే4(ప్రభాతవార్త)** కార్వాన్ నియోజకవర్గపరిధి అభివృద్ధికి సంబంధించిన కీలక పౌర పనులు,పారిశుధ్య చర్యలపై చర్చించేందుకు ఏఐఎంఐఎం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భముగా మాట్లాడుతూ.. సమావేశంలో కార్వాన్ నియోజకవర్గ పరిధిలోని హకీంపేట్, అఫ్సర్ ఖాన్ కాలనీ,టోలి చౌకి,గోల్కొండ,కార్వాన్ డివిజన్లలోని ఎస్ఎన్డిపి పనుల కింద మొత్తం 20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఐదు బాక్స్ రకం డ్రైన్‌లకు మంజూరు లభించిందన్నారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ మౌలిక సదుపాయాలతో ఈ ప్రాంతాలలో డ్రైనేజీని మెరుగుపరచడానికి,వర్షపు నీరు నిలవడాన్ని తగ్గించడానికి సహాయపడుతుందన్నారు.అదనంగా నీటి పరిశుభ్రతను మెరుగుపరచడానికి,దోమల బెడదను నియంత్రించడంకై షా హాతీమ్ సరస్సు,లంగర్ హౌజ్ చెరువులలో తేలియాడే గుర్రపు డెక్క ఆకును శుభ్రపరిచే యంత్రాలకు ఆమోదం లభించిందన్నారు.ఈ చర్యలతో ఆయా ప్రాంతంలో ప్రజారోగ్య, పారిశుధ్యం,పర్యావరణ పరిస్థితులను గణనీయంగా మెరుగుపరుస్తాయని అయన పేర్కొన్నారు.

## మోడి సుస్థిర ప్రభుత్వానికే ప్రజల పట్టం

జూబ్లీహిల్స్, మే 4, ప్రభాతవార్తః

మహిళా రిజర్వేషన్ బిల్లుకు అడ్డుపడిన కాంగ్రెస్ పార్టీతో సహా మిగిలిన అన్ని ప్రతిపక్షాలకు ఈ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఓటమిని రుచి చూపించారని బీజేపీ మహిళా మోర్చా జాతీయ నాయకురాలు డాక్టర్ పద్మ వీరపనేని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేస్తున్న అభివృద్ధికి, సుస్థిర ప్రభుత్వానికి మూడు రాష్ట్రాల ప్రజలు బ్రహ్మరథం పట్టరాని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్, వారి మిత్రపక్షలను ప్రజలు ఘోరంగా ఓడించారన్నారు. మహిళల ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ వారి మిత్రపక్షలు ఇప్పటికైనా మహిళ రిజర్వేషన్ బిల్లుకు మద్దతునివ్వాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మ వీరపనేని ప్రధానమంత్రి నరేంద్రమోడి, హోంశాఖ మంత్రివర్యులు అమిత్ షాకి, జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్‌కి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుందన్నారు.

# చెత్త ఏరడానికి వచ్చి.. చోరీ చేసుకెళ్లారు

**- రూ. 2లక్షల విలువైన చీరలు చోరీ**

జూబ్లీహిల్స్, మే 4, ప్రభాతవార్తః

చెత్త ఏరడానికి వచ్చిన నలుగురు మహిళలు ఒక దుకాణంలో చోరికి పాల్పడి రూ. 2లక్షల విలువైన చీరలను చోరి చేసిన సంఘటన బంజారాహిల్స్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 10లోని నవాబ్ సాహెబ్ కుంటలో సాధిక్ అనే టైలర్‌కు సంబంధించి ఒక బొటిక్ ఉంది. కాగా ఈ నెల 3న రాత్రి సమయంలో చెత్త ఏరడానికి వచ్చిన నలుగురు మహిళలు చెత్త ఏరుతున్నట్లు నటించి బొటిక్ తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. బొటిక్‌లో ఉన్న దాదాపు రూ. 2లక్షల విలువైన నాలుగు చీరలను చోరి చేసుకొని పారిపోయారు. మరునాడు ఉదయం బొటిక్‌కు వచ్చిన సాధిక్ ఈ విషయాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజీలను పోలీసులకు అందించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఖరీదైన వారి కోసం 'ఎస్కార్టు' సేవలు!

**- పోలీసుల విచారణలో వెలుగుచూస్తున్న ఆ'జాదు' వేషాలు!!**

జూబ్లీహిల్స్, మే 4, ప్రభాతవార్తః

ఆ'జాదు' వేషాలు ఒకొక్కటిగా వెలుగుచూస్తున్నాయి.. పోక్సో కేసు, లైంగిక వేధింపులు, డబ్బు దోపిడి కేసుల్లో నిందితుడిగా ఉండి జూబ్లీహిల్స్ ఠాణా పరిధి లో అరెస్ట్ అయిన చంద్రశేఖర ఆజాద్ అలలియాస్ అర్జున్ వ్యవహారాలు ఒకొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ఆజాద్ ఇన్ స్టాగ్రామ్ ఖాతాను పరిశీలించిన పోలీసులు ఆశ్చర్యపోయే విషయాలను గుర్తించారు. ఆజాద్ నగరంలో చాలా మంది యువతులతో, మహిళలతో ఇన్‌స్టాలో ఫాలో అవుతూ ఉన్నా డు. ఇందులో చాలా వరకు సంపన్న వర్గాలకు చెందిన మహి ళలతో, యువతులతో టచ్‌లో ఉన్నట్లు గుర్తించారు. మగ ఎస్కార్ట్‌గా పనిచేస్తూ డబ్బు సంపాదిస్తున్నట్లు గుర్తించారు. ఇందుకోసం ఖరీదైన కారన్లను అద్దెకు తీసుకోవడం, ఖరీదైన బట్టలు, చేతిగడియారాలు, ఒంటిపై వాడే ప్రతి ఒక్కటి ఖరీదై నవి ఉండేట్లు చూసుకున్నట్లు గుర్తించారు. తద్వారా తన విలాసాన్ని చూపి ఎదుటివారి నుంచి ఎక్కువగా డబ్బులు రాబ డుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆజాద్‌తో టచ్‌లో ఉన్న యువతుల, మహిళల లిస్టును ఇప్పటికే పోలీసులు సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. వారిని విచారించడం ద్వారా ఆజాద్ గురించి మరింత సమాచారం సేకరించే అవకాశం ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు ఈ మార్గం ద్వారా సంపాదించిన సొమ్ముతో సోకుగాత యార్రై పలువురు యువతులను, బాలికలను ట్రాప్ చేయడమే కాకుండా వారి నుంచి డబ్బులు, నగలు దోచుకున్నట్లు గుర్తిం చారు. ఆజాద్ వ్యవహారంపై లోతుగా దృష్టి పెట్టిన పోలీసులు మరింత సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఎస్కార్టు సేవల విషయంలో ప్రాథమికంగా కొంత సమాచారం ఉన్నప్పటికి లోతుగా విచారిస్తేనే అసలు విషయం బయ టపడే అవకాశం ఉందని ఒక పోలీసు అధికారి తెలిపారు.

## సిఎంను కలిసిన ఎమ్మెల్యే



సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

**చేవెళ్ల, మే 4, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో చేవెళ్ల నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న వివిధ పనుల పురోగతి పై ముఖ్యమంత్రికి వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

## బిజెపిలో చేరిన లచ్చానాయక్‌తాండా సర్పంచ్



కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**మోమిన్‌పేట్, మే 4, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీజేపి పార్టీలో చేరుతున్నట్లు మోమిన్‌పేట్ మండలం లచ్చానాయక్‌తాండా సర్పంచ్ రాజుచవాన్, ఆగ్రామ నాయకులతో కలిసి వికారాబాద్ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ వడ్ల నందు ఆద్వర్యంలో బీజేపి పార్టీలో చేరినట్లు తెలిపారు. సోమవారం హైదరాబాద్ నగరంలోని నాంపల్లి బీజేపి పార్టీ కార్యాలయంలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపి పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఆ గ్రామ నాయకులు ప్రసాద్, జగదీష్, వెంకట్, ప్రేమ్‌కుమార్, రాజు, మహిపాల్, వసంత్, సాయికుమార్, రాజు, రాథోడ్, తదితరులు పాల్గొన్నారు. వీరందరికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలికి కండువాలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి యువత కృషి చేయాలనంటూ వారందరినీ అభినందించారు.

## సన్న వరి రకాల సాగుపై అవగాహన

**కొడంగల్, మే 4, ప్రభాతవార్త:**
సన్న రకాల సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతువారము 4 మే నుంచి 9 వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని రుద్రారం రైతు వేదికలో నేల ఆరోగ్య పరిరక్షణ సమతుల్య ఎరువులయాజమాన్యం, ప్రకృతివ్యవసాయం, పౌరసరఫరాలశాఖ వినియోగదారులు కోరుకునే సన్న వరిరకాల సాగుపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీలత, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ ఎకల్లప్ప, ఉపసర్పంచ్ గోపాల్‌రెడ్డి, వార్డుసభ్యులు, ఎరువుల దుకాణాల యజమానులు, రైతులు పాల్గొన్నారు.

## రైతులభద్రతే వ్యవసాయ అధికారుల లక్ష్యం: ఎఈఓ

**మోమిన్‌పేట్, మే 4, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమావారం మోమిన్‌పేట్ మండల పరిధిలోని వెల్చాల్ గ్రామంలోని రైతువేదికలో క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిణి స్వాతి రైతు వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కే.శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ రైతు వారోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రమేష్, వార్డుసభ్యులు నర్సింలు, జగదీష్, నాయకులు, మోహన్, సత్యనారాయణగౌడ్, వెల్చాల్, దుర్గంచెర్వు గ్రామాల రైతులు, పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య**

**పెద్దేముల్, మే 4, ప్రభాతవార్త:**
రైతుల సంక్షేమానికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల శ్రమకు గౌరవం ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులు కూడా ధాన్యాన్ని సరైన నాణ్యతతో తీసుకువచ్చి అధికారులకు సహకరించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోబ్యానాయక్, ఉపసర్పంచ్ జైరాం, తాండూరు మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మెన్ జితేందర్‌రెడ్డి, డిసిఎంఎస్ ఇంచార్జ్ సలాంపాష, వినోద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విజయోత్సవ వేడుకలు

**-మిఠాయిల పంపిణీ**

**ఘట్‌కేసర్, మే 4, ప్రభాతవార్త:**
దేశాభివృద్దికి బిజెపి కట్టుబడి ఉందని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపి గెలిపించారని ఘట్‌కేసర్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో సోమవారం సాయంత్రం బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడంతో ఘట్‌కేసర్‌లో పార్టీ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు జరిపి హర్షం వ్యక్తంచేశారు. నాయకులు పార్టీ జెండాలు ప్రదర్శిస్తూ భారత్‌మాతాకి జై, బిజెపి జిందాబాద్ అంటూ నినాదాలుచేస్తూ మిఠాయిలు తినిపించుకొని ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శులు చెల్లక శ్రీధర్, మంగు రాధిక, ఉపాధ్యక్షులు గుండ్ల రామతీర్థ, పడిగెం వీరేశం, పసులాది చంద్రశేఖర్, కార్యదర్శి సిద్దిరాజు, కోశాధికారి మెడబోయిన నరేశ, సహకోశాధికారి పవన్‌సింగ్, యువమోర్చ అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, నాయకులు పల్లె మధుసూధన్‌గౌడ్, ఎదుగని శ్రీరాములు, కొమ్మిడి జైపాల్‌రెడ్డి, దేశం అభిమన్యుగౌడ్, కొన్నె మాధవి, శోభన్‌బాబు, బూత్ అధ్యక్షులు కంది ప్రవీణ్, చలపతిరావు, కొమతి శరత్, నరసింహారెడ్డి, మమతశర్మ, రేఖసోని, సుదర్శన్, జి.హర్ష తదితరులు పాల్గొన్నారు.

## కేపీఆర్‌ఐటీలో ఘనంగా జాతీయస్థాయి ఉత్సవం

**ఘట్‌కేసర్, మే 4, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో ఆరోహణ 2026 వేడుకలు ఘనంగా జరిగాయి. కేపీఆర్‌ఐటీ-కేపీఆర్‌ఐటిసిఓఈ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30 నుంచి మే 2 వరకు మూడు రోజుల పాటు జాతీయ స్థాయి ఉత్సవం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్‌వెంకటేశ్ విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కళాశాల చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, వైస్‌చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, కార్యదర్శి కొమ్మూరి రాకేశ్‌రెడ్డి, స్ట్రాటజీ డైరక్టర్ కొమ్మూరి దివ్య, డైరక్టర్ ప్రొఫెసర్ సుధీర్‌ప్రేమ్‌కుమార్, మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్‌లు పాల్గొని ప్రసంగించారు. ఆరోహణలో భాగంగా మొదటి రెండురోజులు జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవంలో వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని టెక్నికల్ ఈవెంట్స్ ప్రాజెక్టు ఎగ్జిబిషన్స్ ద్వారా తమ ప్రతిభను చాటారు. ఈవేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా 'వేదవ్యాస్' సినిమా బృందం దర్శకుడు ఎస్‌వి.కృష్ణారెడ్డి, నిర్మాత అచ్చిరెడ్డి, హీరో విశ్వనాథ్, హాస్యనటుడు రఘు బాబులు హాజరైనారు. మ్యూజికల్ నైట్‌లో టాలీవుడ్ గాయకులు హారిక నారాయణ్, సమీరాభరద్వాజ్, అరుణ్‌కౌండిన్యలు తమగానంతో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారు. ఈసందర్భంగా విచ్చేసిన అతిథులను చైర్మన్ ప్రతాపరెడ్డి శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

## భూసార పరీక్షలు చేయించుకోవాలి

**-సర్దార్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి**

**షాబాద్, మే 4, ప్రభాతవార్త:**
నేల సారవంతంగా ఉన్నప్పుడే పంట దిగుబడులు బాగా వస్తాయని, తప్పనిసరిగా భూసార పరీక్షలు రైతులు చేయించుకోవాలని సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రణాళికల కింద షాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు వారోత్సవం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగం వంటి అంశాలపై శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సంకేపల్లిగూడెం సర్పంచ్ లావణ్య, మల్లారెడ్డిగూడెం సర్పంచ్ సబిత గోవర్ధన్ రెడ్డి, నగరకుంట సర్పంచ్ మల్లయ్య, తిరుమలాపూర్ సర్పంచ్ మంగమ్మ, కొమరబండ సర్పంచ్ పద్మమ్మ గోపాల్, మన్మరి సర్పంచ్ బందెయ్యతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు శివతేజ, రాజేశ్వరి, మోనిక, గీత, లిఖిత, గాయత్రి పాల్గొన్నారు. మండలంలోని అన్ని రైతు వేదికల్లో రైతు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించగా రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సర్దార్‌నగర్ తైబజార్ వేలం

**షాబాద్, మే 4, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సర్దార్ నగర్ గ్రామపంచాయితీలో తైబజార్ వేలంపాట సోమవారం నిర్వహించారు. ఈ వేలం పాటలో పలువురు వ్యాపారులు పాల్గొని వేలంపాట పోటాపోటీగా సాగింది. సర్దార్నగర్ గ్రామానికి చెందిన తీగల శశాంక్ రెడ్డి రూ. 4,02,500లకు తైబజార్ను దక్కించుకున్నాడు. ఈ ఆదాయం గ్రామ పంచాయితీకి స్వంత ఆదాయ వనరులను పెంపొందించడంలో కీలకంగా ఉపయోగపడుతుందని ఎంపీవో నాసరయ్య, సర్పంచ్ మామిడి కీర్తిహరీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మఠం సురేష్, పంచాయితీ కార్యదర్శి విజయసింహ్, వార్డు సభ్యులు కిషన్ ప్రసాద్, అశోక్ కుమార్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



బాణాసంచ కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు

**షాబాద్, మే 4, ప్రభాతవార్త:**
భారత దేశం అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా 5 రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాల్లో 3 రాష్ట్రాల్లో బీజేపీ విజయ దుందుబి మోగించడంతో సోమవారం షాబాద్ లో బీజేపీ మండల అధ్యక్షుడు మద్దూరి మాణయ్య ఆద్వర్యంలో బాణసంచ కాల్చి, మిఠాయిలు తినిపించుకొని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాల నిరీక్షణ తరువాత మొదటిసారిగా బెంగాల్లో అధికారంలోకి వచ్చామన్నారు. బెంగాలో మమత అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. రాబోవు రోజుల్లో తెలంగాణాలో కూడా అధికారంలోకి వస్తామన్నారు. కార్యకర్తలు అందరు బూతేస్థాయి నుండి కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మహేందర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మహేష్, మండల ప్రధానకార్యదర్శి రాజీవ్ రెడ్డి, సర్పంచ్ బందయ్య, నాయకులు రాము, కిరణ్, రవిగౌడ్, సురేష్ గౌడ్, మహేందర్. నారాయణ, శేఖర్, అనంతం, రాఘవేందర్, రవి, రఘు, వినయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో బిజెపి విజయోత్సవ సంబరాలు

**చేవెళ్ల, మే 4, ప్రభాతవార్త:**
పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ (భాజపా) కూటమి విజయం సాధించడం పట్ల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన అనంతరం చేవెళ్ల పట్టణ కేంద్రంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి ఆధ్వర్యంలో భాజపా శ్రేణులు విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ మాతాకీ జై.. బీజేపీ జిందాబాద్.. నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ పట్టణ కేంద్రంలోని బీజాపూర్ రహదారిపై భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జిల్లా జనరల్ సెక్రటరీ జ్ఞానేశ్వర్ వైభవ్ రెడ్డి కుంచం శ్రీనివాస్ మాణిక్య రెడ్డి కృష్ణ గౌడ్ జై శంకర్ కౌన్సిలర్ పెద్దోళ్ళ దయాకర్ సత్యనారాయణ చీర శ్రీనివాస్ అశోక్ విఠల్ రెడ్డి కలెంల మహేందర్ మధుసూదన్ రెడ్డి సంజీవ రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి అభిషేకం రెడ్డి మధుకర్ రెడ్డి పురుషోతం రెడ్డి గణేష్ పాగా వెంకటేష్ శివ రాఘవేందర్ రమేష్ బీరప్ప శ్రీకాంత్ రెడ్డి నగేష్ జైపాల్ శివ రెడ్డి శేఖర్ రెడ్డి శ్రీకాంత్ జై సింహా రెడ్డి అంజి నగేష్ మాణిక్యం గోపాల్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సాహంతో సంబరాల్లో పాల్గొన్నారు.

## వైద్యరంగానికి ప్రభుత్వాలు మరింత సహకరించాలి

**-మధుసూదన్‌రెడ్డి**

**చేవెళ్ల, మే 4, ప్రభాతవార్త:**
వైద్య రంగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మరింత సహాయ సహకారాలు అందించాలని ప్రఖ్యాఅరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ మదన్ మోహన్ రెడ్డి తెలిపారు. చేవెళ్ల డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్, వైద్య కళాశాలలో ట్రోయ్ జియాంజ్ బ్యాచ్ 2020 గ్రాడ్యుయేషన్ డే లో శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రమేష్ రెడ్డి, యస్ ఆర్ యూనివర్సిటీ వైస్ చైర్మన్ వరధా రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి వెలిగించి, విద్యార్థులకు పట్టాలను అందించారు. డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రిన్సిపాల్ జోయారాణీ, సూపరన్‌టెండెంట్ రామకృష్ణారెడ్డి, పాలన అధిపతి గౌరీ హిందూపూర్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి

**ఘట్‌కేసర్, మే 4, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ డివిజన్ దత్తాత్రేయనగర్, శ్రీచంద్రస్కూల్ ప్రాంతం, బ్యూటినెస్ట్ కాలనీల్లో విద్యుత్ లోఓల్టేజీ సమస్య పరిష్కరించాలని కోరుతూ స్థానికులు సోమవారం ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. దత్తాత్రేయనగర్ కాలనీలో విద్యుత్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలు సార్లు కరెంట్ సిబ్బందికి తెలియజేసినా స్పందన లేదని వారు తెలిపారు. కాలనీల్లో ఇళ్లకు సరఫరా విద్యుత్ సరఫరా కావడం లేదని లోఓల్టేజీతో విద్యుత్ ఉపకరణాలు సరిగా పనిచేయడం లేదని వారు వాపోయారు. కాలనీలో అదనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి అవసరమన చోట్ల కరెంట్‌స్తంభాలు తీగలనుబిగించి కరెంట్‌సరఫరాను మెరుగుపరిచేం దుకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు సైదులు, సునీల్‌రెడ్డి, ప్రసాద్ రెడ్డి తదితరులు కోరారు.

## వృద్ధురాలు మృతికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి, మే 4, ప్రభాతవార్త;**
తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో సోమవారం నాడు మద్దూరి పెద్ద కమలమ్మ (75)అనే వృద్ధురాలు మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బి ఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షులు కుమ్మరి శంకర్, స్థానికసర్పంచ్ కానుగుల అనిత మల్లేష్‌లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి 3000 రూపాయలు, స్థానిక సర్పంచ్ 3000 రూపాయల చొప్పున మొత్తం ఆరువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, స్థానిక సర్పంచ్ కాలువల అనిత మల్లేష్, ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్, వార్డు సభ్యులు స్వామి గౌడ్, పడమర రాము జ్యోతి లక్ష్మయ్య రావిచెడు అంజయ్య గౌడ్ మద్దూరు సత్యం జూల జంగయ్య తదితరున్నారు.

## ఆసరానిచ్చిన చిరు సాయం..!

**-ప్రవీణ్‌రెడ్డిని అభినందించిన గ్రామస్తులు**

**నందిగామ, మే 4, ప్రభాతవార్త:**
ప్రార్థించే పెదవుల కన్నా.. సహాయం చేసే చేతులే మిన్న అనే నానుడిని నిజం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు నందిగామ గ్రామానికి చెందిన బోర్ర ప్రవీణ్ కుమార్ రెడ్డి. గ్రామంలో ఉన్న శ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయంలో పూజారిగా పనిచేస్తూ భక్తులకు సేవలు అందిస్తున్న పురోహితునికి ఒక నెల జీతం రూ.15 వేలు అందజేశారు. మానవసేవయే మాధవ సేవగా తలచి పురోహితునికి చిరు సహాయం చేసి ఆసరాగా నిలిచినా ప్రవీణ్ కుమార్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. చిన్న వయసులో సేవా దృక్పథం ఉన్న ప్రవీణ్ రెడ్డి సేవలు నేటితరం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని నందిగామ విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఆర్ రఘునందన్ రెడ్డి, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, బి కృష్ణ యాదవ్, బి లింగం, ఈట గణేష్ తదితరులు ప్రశంసల జల్లు కురిపించారు.

## సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

**ఆమనగల్లు, మే 4, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండలం శంకర్‌కొండతండా గ్రామపంచాయతీ సర్పంచు మండ్లి రాములు కుటుంబాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, ఇతర రంగాల ప్రముఖులతోపాటు తెలంగాణ టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. రాములు తండ్రి అంజయ్య గత వారంలో కన్నుమూసారు. తండాలో జరిగిన అంజయ్య దశదినకర్మ కార్యక్రమంలో సుంకిరెడ్డి పాల్గొని మృతునికి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు రమేశ్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మాజీ సర్పంచు రచ్చ శ్రీరాములు, రాజా, జైపాల్, పత్య, జంగయ్య, జగ్గరాం, చంద్రులతోపాటు తదితరులు ఉన్నారు.

## నీటి ఎద్దడిని తీర్చాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు మాజీ కౌన్సిలర్ వినతి

**ఘట్‌కేసర్ రూరల్, మే 4, ప్రభాతవార్త:**
పోచారం డివిజన్ యంనంపేట్ గ్రామంలో తాగునీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మాజీ మున్సిపల్ రెండవ వార్డు కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మికాశయ్య సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. యంనంపేట్ గ్రామంలో మిషన్ భగీరథ నీరుగాని, నగర వాటర్ వర్క్స్ అధికారులు సరఫరా చేసే నీటి వసతి లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. యంనంపేట్ గ్రామంలో పెద్ద ఎత్తున నీటి నిల్వ చేయడానికి వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసిన వాటిల్లో నింపిన నీరు ఇతర గ్రామాలకు సరఫరా చేస్తున్నారుకానీ, యంనంపేట్ గ్రామానికి మాత్రం నీటి సరఫరా చేయడం లేదని ఇకనైనా తమరు చర్యలు తీసుకుని గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడిని తీర్చాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు మాజీ కౌన్సిలర్ పేర్కొన్నారు.

## దేపల్లె కుమార్‌గౌడ్‌కు ఘన సన్మానం

**నందిగామ, మే 4, ప్రభాతవార్త:**
నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన శుభ సందర్భంగా మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్‌గౌడ్‌ను సోమవారం మేకగూడ గ్రామపంచాయతీ 3 వ వార్డ్ సభ్యులు బండారి రాజు ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. మంచి సౌమ్యుడిని నందిగామ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడిగా నియమించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతువేదికల్లో జరిగిన రైతు వారోత్సవాలు

**శామీర్‌పేట, మే 4, ప్రభాతవార్త:**
అలియాబాద్, లాల్‌గడిమలక్‌పేట్ గ్రామాల రైతు వేధికల్లో జిల్లా రైతు వారోత్సవాలను నిర్వహించారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్, లాల్‌గడిమలక్‌పేట్‌లలో గల రైతు వేధికల్లో వివిధ గ్రామాల రైతుల కోసం రైతు వారోత్సవాలు నిర్వహించి పలు అంశాలపై మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. దీనిలో పాల్గొన్న అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి భూసార పరీక్షల ఫలితాల సర్టిఫికెట్ల కార్డులను రైతులకు అందజేశారు. దీనిలో రైతుల నేల ఆరోగ్య పరిరక్షణ, ఎరువుల యాజమాన్యం, మట్టి నమూనాలు తీసే విధానంను చూపించారు. మట్టి పరీక్షల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమం లో చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డితో పాటు జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు జశ్వంత్‌రెడ్డి, ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేష్, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేష్, మేడ్చల్ మట్టి నమూనాల పరీక్ష కేంద్రం అధికారి కృష్ణవేణి, వ్యవసాయ విస్తరణ అధికారులు సుధీర్‌కుమార్, రవియాదవ్, రైతులు కంఠం కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, వీరస్వామి, రవీందర్‌రెడ్డి, హరిశంకర్‌గౌడ్, రాఘవరెడ్డి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల అరెస్ట్

**కొండపాక, మే 4, ప్రభాతవార్త :** మాత్‌పల్లి శివారులోని హిడెన్ క్యాస్టల్ రిసార్టులో మత ప్రచారకుడు, వివాదస్పదుడు మునవార్ పారూఖీ హిందూ దేవి దేవతలను అవమానించి, దేశ వ్యతిరేక, తీవ్రవాద కార్యకలాపాలకే ఇక్కడ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నరని బిజెపి కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు అనుములు సంపత్‌రెడ్డి అధ్వర్యంలో రిసార్టుముందు సోమవారం పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు గజ్వేల్ ఎసిపి నరసింహులు పోలీసు బలగాలతో అక్కడకి చేరుకొని నిరసనకారులతో మాట్లాడారు. ఇక్కడ శిక్షణతరగతులు నిర్వహిస్తుంది నల్గొండ జిల్లాకు చెందిన మునవర్ జామ అని మత ప్రచారకుడు మునవర్ పారూఖీ కాదు అని అయన సర్ది చెప్పడానికి ప్రయత్నించినా వారు వినకపోడంతో అరెస్ట్‌చేసి కుకునూరు పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నెల రోజులపాటు ఇక్కడే ఉండి ఇంగ్లీష్, పర్సనాలిటి డెవలప్‌మెంట్ క్లాస్‌లు నిర్వహిస్తారనడం పూర్తిగా అవాస్తవమని మమ్మల్ని రిసార్టు లోపలికి వెళ్లనివ్వాలని కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఇంత ఖరీదైన రిసార్టులో శిక్షణ నిర్వహించడం ఏమిటని వారు ప్రశ్నించారు. హైదరాబాద్‌లాంటి నగరల్లో ఇలాంటి క్లాస్‌లు నిర్వహిస్తారని ఇక్కడ హిందూ వ్యతిరేక భావజాలన్నే బోధిస్తున్నరని వారు పట్టుపట్టడంతో వారిని అరెస్ట్ చేశారు. పేరును అర్థం చేసుకోవడంలో చిన్న పొరపాటు జరగటంవల్ల నిరసన కార్యక్రమానికి పరిస్థిలులు దారి తీసినట్లు తెలిసింది.

### బిజెపి కార్యకర్తలను అరెస్ట్ చేయడం సరికాదు

**కొండపాక, మే 4, ప్రభాతవార్త :** శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బిజెపి కార్యకర్తలను, హైందవ సోదరులను కుకునూరుపల్లి పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదని బిజెపి మండల అధ్యక్షుడు అనుముల సంపత్‌రెడ్డి అన్నారు. కుకునూరుపల్లిలో సోమవారం మాట్లాడుతూ కుకునూరుపల్లి మండల పరిధి లోని మాత్‌పల్లి శివారులోని హిడెల్ క్యాస్టల్ రిసార్ట్‌లో మతపరమైన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి స్టాండప్ కమెడియన్ మునవర్ పారూఖీ హాజరువుతున్నరన్న సమాచారంతో అయన అధ్వర్యంలో శాంతి యుత నిరసన కార్యక్రమం చేపడడం జరిగిందని తెలిపారు. దాంతో కుకునూరుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం సరైంది కాదని అన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు నందమూరి కిషోర్ శర్మ, కొండపాక అధ్యక్షుడు నీల సత్యం, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పంపిణీ

**హుస్నాబాద్ రూరల్, మార్చి 4, ప్రభాతవార్త :**పట్టణంలోని 18వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ వాల సుప్రజనవీన్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, పిల్లలకు అవసరమైన పోషకాహారం అందించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని పోషకాహార లోపాన్ని తగ్గించడం, తల్లులు మరియు చిన్నారుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. టేక్ హోమ్ రేషన్ (టిహెచ్ఆర్) కింద పప్పులు, బియ్యం, నూనె, బాలామృతం వంటి ఆహార పదార్థాలను లబ్ధిదారులకు నెలవారీగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, అంగన్వాడీ టీచర్ సావుల రేణుక, ఆశా వర్కర్ స్వరూప, ఆరోగ్యలక్ష్మీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కోరుకున్నారు.

## యూరియా వాడకం తగ్గించాలి : డాక్టర్ శాంతి

**హత్నూర, మే 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చింతల చెరూ రైతు వేదికలో ఆయా గ్రామాల రైతులతో వ్యవసాయ శాస్త్ర వేత్తలు సోమవారం సమావేశమయ్యారు. ప్రతి పొలంలో పంట మార్పిడి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ఏ గీత గుండ్లమాచునూర్ సర్పంచ్ బేగరి శ్రీహరీ ఉప సర్పంచ్ గునుకుంట్ల శంకర్, చింతల్ చెరువు సర్పంచ్ మమత శివ, ఉపసర్పంచ్ అంబటి భాస్కర్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు వారోత్సవాలు

**బెజ్జంకి, మే 4, ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాన్ని అన్ని గ్రామాల్లోని రైతువేదికలలో సోమవారం నిర్వహించారని మండల వ్యవసాయాధికారి సంతోష్ తెలిపారు. కార్యక్రమంలో రైతులకు వ్యవసాయంలో పాటించాల్సి న సలహాలు, సూచనలు, మెళకువలను ఎఈవోలు వివరించినట్లు పేర్కొన్నారు. నేల ఆరోగ్యం, భూసార పరిరక్షణ, రసాయన ఎరువుల వాడకం తగ్గించి పెసర, జీలుగ లాంటి పచ్చిరొట్టలను వేసుకోవడం వలన భూసారం పెరుగుతుందన్నారు. సన్న రకాల సాగును పెంచాలని బీపీటీ 5204, జైశ్రీరామ్, కూనారాం 1638, ఆర్ఎన్ఆర్ తెలంగాణ సోనా, హెచ్ఎంటి సోనావంటి రకాలను సాగు చేయాలన్నారు. ఆవు మూత్రం, ఆవుపేడను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయం చేయడంవల్ల నేల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. మనుషుల ఆరోగ్యం దృష్ట్యా రసాయనాల వినియోగం తగ్గించాలన్నారు. వరి కోసిన తర్వాత కొయ్యకాళ్లను కాల్చొద్దని అలాచేస్తే మిత్రజీవులు నశిస్తాయని వివరించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాలలో సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

### పదవ తరగతి విద్యార్థులకు నగదు బహూకరణ

**చేర్యాల, మే 4,ప్రభాతవార్త :** మండలంలోని పోతిరెడ్డి పల్లి, పెద్దరాజుపేట గ్రామ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులు పదిలో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా పోతిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ మేడబోయిన కుమార్ విద్యార్థులకు నగదును బహుకరించారు. మొదటి ర్యాంక్ 514 మార్కులు సాధించిన లింగంపల్లి జ్యోతికి రూ.3016,రెండవ స్థానం 513 మార్కులు సాధించిన నూనె నిఖితకు 2016లు నగదు సర్పంచ్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### బెజ్జంకిలో హనుమాన్ శోభాయాత్ర

**బెజ్జంకి, మే 4,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో హనుమాన్ శోభాయాత్రను మండల కేంద్రానికి చెందిన హనుమాన్ భక్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా హనుమాన్ విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ముస్తాబుచేసి భక్తి పాటల మధ్య శోభాయాత్రను నిర్వహించారు. గ్రామంలో భక్తి శ్రద్ధలతో ఈ యాత్ర ముగిసింది.

### జిపి కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి



ఎంపిఒకు వినతి పత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

**కొండపాక, మే 4, ప్రభాతవార్త :** పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలను వెంటనే చెల్లించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. సోమవారం జిపి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బర్మ కొమురయ్యతో కలిసి ఎంపిఒ మల్లికార్జున్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు రావాల్సిన రెండు నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరారు. వేతనాలను గ్రీన్ చానెల్ ద్వారా చేల్లించాలన్నారు. జిఒ 51ని రద్దు చేసి పాత పద్దతిలోనే కొనసాగించాలన్నారు. ప్రమాదం జరిగి మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ॥ 20 లక్షల నష్ట పరిహారం ప్రభుత్వం చేల్లించాలని డిమాండ్‌చేశారు.

### జిల్లా అడిషనల్ ఎస్పీని కలిసిన సర్పంచ్




జిల్లా అడిషనల్ ఎస్పీని చైతన్యరెడ్డిన కలిసిన నేరెడిగుంట సర్పంచు ఒగ్గు సాయికుమార్

**జోగిపేట, మే 4, ప్రభాతవార్త:** జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన చైతన్యరెడ్డిని మండల పరిధిలోని నేరెడిగుంట గ్రామ సర్పంచు ఒగ్గు సాయికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అంశాలను ఆమెకు తెలియ చేశారు. ప్రధానంగా శాంతిభద్రత పరిరక్షణకు సంబంధించి గ్రామంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు, పోలీసులు-ప్రజల మధ్య సమన్వయం తదితర అంశాల గురించి చర్చించినట్లు తెలిపారు. ప్రజల సంరక్షణకోసం తీసుకునే చర్యలగురించి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని పేర్కొన్నట్లు తెలిపారు.

### మద్యం తాగి బస్సు నడుపుతున్నాడని పోలీసులకు ఫిర్యాదు



మద్యం సేవించి బస్సు నడుపుతున్న డ్రైవర్‌ను విచారిస్తున్న పోలీసులు

**నర్సాపూర్, మే 4, ప్రభాతవార్త :** మద్యం తాగి ఆర్టీసీ డ్రైవర్ బస్సు నడుపుతున్నాడని ప్రయాణికులు ఆందోళన చేయడంతోపాటు పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే పోలీసులు వచ్చి బస్టాండ్‌లో బస్సును నిలిపివేశారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి మేడ్చల్ డిపోకు చెందిన బస్ ప్రయాణికులను తీసుకొని నర్సాపూర్‌కు వచ్చింది అయితే డ్రైవర్ తిరుమలేష్ మద్యం తాగి బస్సు నడుపుతున్నాడని ప్రయాణికులు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు బస్టాండ్‌లో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని బ్రీతింగ్ పరీక్ష చేయగా తాగి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే పోలీసులు ఈ విషయమై నర్సాపూర్ ఆర్టీసీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి బస్సును తిరిగి మేడ్చల్ వెళ్లకుండా బస్టాండులోనే నిలిపివేశారు. బస్సులో 70 మంది వరకు ప్రయాణికులు ఉన్నందున వారు సురక్షి తంగా నర్సాపూర్ చేరుకోవడం పట్ల ప్రయాణికులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

### పంట మార్పిడితో అధిక దిగుబడి : ఎవో

**చిన్నశంకరంపేట, మే 4,ప్రభాతవార్త:** రైతులు పంటమార్పిడి పద్దతి అవలంబిస్తే అధిక దిగుబడి పొందవచ్చని మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీణ్ తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేటలోని రైతు వేదికలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఎరువుల వాడకాన్ని తగ్గించి,సేంద్రియ ఎరువులు వాడాలని, పంట మార్పిడితో భూమిలో సాంద్రత పెరగడంతో పాటు, చీడపిడల సమస్య రాదని తెలిపారు. నానో యూరియ వలన కలిగే ప్రయోజనాల, పంటలను పండించే విధానంపై రైతులకు వివరించారు.

### మొక్కలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలి : సర్పంచ్

**చిన్నశంకరంపేట, మే 4,ప్రభాతవార్త:** నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నిరందించాలని ఖాజాపూర్ సర్పంచి మన్నె బాలస్వామి నిర్వాహకులకు సూచించారు. సోమవారం ఖాజాపూర్‌లోని నర్సరీని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్య



# ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

-ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్టాపన
-హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, సుంకిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, గ్రామస్థులు, భక్తులు



ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి, మే 4, ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండలపరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో నూతనంగా ఆంజనేయస్వామి దేవాలయం నిర్మించి రుద్రాన్ని ప్రతిష్ఠాపన చేశారు. గత మూడురోజులుగా గ్రామంలో భక్తులు ప్రజలందరూకలిసి ఆంజనేయస్వామి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభం నిర్మాణం, సీతారాముల కళ్యాణాన్ని జరిపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తిఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, టాస్క్ సిఈవోలు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలు హాజరైనారు. గ్రామంలో నిర్వహించిన ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయకమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ భారతమ్మ గోపాల్ ఆధ్వర్యంలో పాల్గొన్న అతిథులను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ అందరూ భక్తిభావం అలవర్చుకోవడం శుభ పరిణామమని, భక్తిమార్గంద్వారా మోక్షం లభిస్తుందని అన్నారు. దైవభక్తి అలవర్చుకోవడం గ్రామస్థులందరూ ఐక్యతతో ఉండడం అభివృద్ధికి బాటలు వేస్తుందని ఈసందర్భంగా వారు తెలిపారు. అనంతరం హాజరైన వారందరికీ ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఐక్యతఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఈవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, స్థానిక సర్పంచ్ భారతమ్మగోపాల్‌తోపాటు ఆయా గ్రామాల భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషిచేయాలి

-ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



గోపాల్‌నాయక్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**కుల్కచర్ల, మే 4, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. నూతంగా కుల్కచర్ల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా నియమితులైన గోపాల్‌నాయక్‌ను స్థానికనాయకులతో కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీకోసం పనిచేసినవారికి ఉన్నతస్థాయి స్థానాలు కల్పిస్తుందన్నారు. అంతర్గత విభేదాలకు తావివ్వకుండా పార్టీ బలోపేతందిశగా ముందుకుసాగాలన్నారు. ప్రతికార్యకర్తకు అన్నివిధాలా అండగా ఉంటూ, సమస్యలను తెలుసుకొని అన్నివిధాలుగా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా బీరప్పస్వామి కళ్యాణం

-హాజరైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పి చైర్మన్



కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పి చైర్మన్

**కేశంపేట, మే 4, ప్రభాతవార్త:**
కేశంపేట మండల పరిధిలోని వేములనర్వ గ్రామంలో సోమవారం శ్రీబీరప్పస్వామి కామరాతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం వేదమంత్రాలతో చూడముచ్చటగా అంగరంగవైభవంగా కన్నులపండువగా జరిగింది. కళ్యాణ మహోత్సవం అనంతరం కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డిలను గ్రామస్థులు శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు కామ్య మల్లేష్, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, సీనియర్ నాయకుడు కాశీనాథ్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గిరియాదవ్, గ్రామసర్పంచ్ సువర్ణనరసింహ, సత్యనారాయణ, రమేష్, మల్లేష్‌యాదవ్, రమేష్, కరుణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌ను కలిసిన బిజెపి నాయకులు



నూతన మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బిజెపి నాయకులు

**మేడ్చల్, మే 4, ప్రభాతవార్త:**
ఎల్లంపేట్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కృష్ణారెడ్డిని బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ రజితదేవేందర్‌రెడ్డి, కౌన్సిలర్ అర్చనశ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గౌరారం జగన్‌గౌడ్, సీనియర్‌నాయకులు పోచయ్య, ఆంజనేయులుముదిరాజ్, ప్రధాన కార్యదర్శులు కంచుగంట మహేష్, దాది ప్రకాష్‌ముదిరాజ్, నాయకులు రాజునాయక్, జీవన్‌నాయక్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

-మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు



స్లాబు పనులకు పూజచేస్తున్న చలివేంద్రంపల్లి రాజు

**జిల్లెడు చౌదరిగూడ, మే 4, ప్రభాతవార్త:**
గ్రామంలో అర్హత కలిగివున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజురు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లెడ్ చౌదరిగూడ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. సోమవారం మండలంలోని రావిర్యాల గ్రామంలో చాకలి భారతమ్మ ఇంటి స్లాబుపనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడు లేనివిధంగా ప్రభుత్వపథకాలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. అర్హులందరికీ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త పథకాలను కాంగ్రెస్ అమలు పరుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దీమ నీలయ్య, ఉపసర్పంచ్ జంగయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలుకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నేతలు

**కుల్కచర్ల, మే 4, ప్రభాతవార్త:**
రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. మండలకేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కేంద్రాల్లోనే మద్దతుధర లభిస్తుందని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజిలయ్య, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ భరత్‌కుమార్‌రెడ్డి, ఎల్లయ్య, రాంచంద్రయ్య, పిఎసిఎస్ సిఈఓ బక్కరెడ్డి, మాజీ ఎంపిటిసి ఆనందం, పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న ఎంఈఓ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు

**కేశంపేట, మే 4, ప్రభాతవార్త:**
కేశంపేట మండలపరిధిలోని కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓ చంద్రశేఖర్ సన్మానించి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎంశ్రీ జడ్పిహెచ్‌ఎస్ కొత్తపేటపాఠశాలలో పదవతరగతి విద్యార్థులు 93శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ఇందులో ఇంగ్లీషు మీడియం నుండి ఎస్.అర్చన 547మార్కులతో కేశంపేటమండలంలో ద్వితీయ స్థానంలోనూ, పాఠశాలలో ప్రథమస్థానంలోనూ, కె.సౌభాగ్య 538 మార్కులతో పాఠశాలలో ద్వితీయస్థానంలో, వి.అనుష 534మార్కులతో తృతీయస్థానంలో నిలిచారని తెలిపారు. తెలుగు మీడియం నుండి ఎస్డి సానియా 469మార్కులతో మండలంలో ద్వితీయస్థానంలోనూ పాఠశాలలో ప్రథమస్థానంలోనూ నిలవగా, వెన్నెల 459మార్కులతో పాఠశాలలో ద్వితీయస్థానంలో, పి.సింధు 457మార్కులతో తృతీయస్థానంలో నిలిచారు. వీరితోపాటు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరినీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎం.చంద్రశేఖర్, కొత్తపేట గ్రామ సర్పంచ్ పట్లూరి హైమావతిజగదీశ్వరప్ప, పంచాయతీ సభ్యురాలు అనూష చేతులమీదుగా శాలువాలతో సత్కరించి సర్టిఫికెట్లు భద్రపరిచే ఫైల్స్, పెన్నులు బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాయిలాపూర్‌లో రైతు వారోత్సవాలు



రైతు వారోత్సవాల్లో పాల్గొన్న అధికారులు, రైతులు

**మేడ్చల్, మే 4, ప్రభాతవార్త:**
ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాల కార్యక్రమాన్ని మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామ రైతువేదికలో నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయంలో మట్టి పరీక్షల ప్రాముఖ్యత, మట్టి నమూనా సేకరణ, పచ్చిరొట్ట ఎరువుల వాడకం, పంటసాగులో సేంద్రియ పద్ధతులు, నానో యూరియా వాడేవిధానం గురించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రజిత, మండల వ్యవసాయ అధికారి మాధవరెడ్డి, ఎఈఓలు తేజస్వని, సుమిత, నాయకులు రైతులు పాల్గొన్నారు.

## భూసార పరీక్ష తప్పనిసరి



పెద్ద ఎల్కిచర్లలో మట్టి సేకరణ చేయిస్తున్న అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, మే 4, ప్రభాతవార్త:**
రైతులు తప్పనిసరిగా భూసారపరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా జిల్లేడు చౌదరిగూడెం మండలంలోని మూడు రైతువేదికలలో వ్యవసాయ అధికారులు భూసారపరీక్ష విధానం, ఎరువుల సమతుల్యత, నానో ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు. భూసార పరీక్ష విధానం, మట్టి నమూనాలు సేకరించే విధానం గురించి ప్రయోగాత్మకంగా రైతుల పొలాల్లో చూపించారు. కార్యక్రమంలో సర్పంచ్ సోనీశేఖర్, ఉపసర్పంచ్ గుడిసె బాలరాజ్, వ్యవసాయ విస్తరణ అధికారిణి గౌరీ ప్రియా, పంచాయతీ కార్యదర్శులు శ్రవణ్, యాదయ్య రాజకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా రైతు వారోత్సవ సంబరాలు

-రైతులకు సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ
-నేలను కాపాడుతామని ప్రతిజ్ఞచేసిన రైతులు



రైతులకు హెల్త్‌కార్డుల అందజేస్తున్న అధికారులు

**కేశంపేట, మే 4, ప్రభాతవార్త:**
రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను ఎంపిడివో రవిచంద్రకుమార్‌రెడ్డి పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో ఎరువులు మట్టి నమూనా పరీక్షలు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ఉండాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రాణకాళికలో భాగంగా సోమవారం వ్యవసాయ విస్తరణ అధికారులు భూసార పరీక్షవిధానం, ఎరువుల, నానో ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు. రైతులందరూ సమగ్ర ఎరువులు యాజమాన్యం, పోషక సమతుల్యత సూక్ష్మపోషకాలు లోపాలను గుర్తించి సరైన యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. అనంతరం రైతులతో ప్రతిజ్ఞచేయించారు. కార్యక్రమంలో సంబంధిత సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయక్షేత్ర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో గేమ్‌ఛేంజర్ సంబురాలు



రేవంత్‌రెడ్డికి అనుకూలంగా నినాదాలుచేస్తున్న కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు

**ఆమనగల్లు, మే 4, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గేమ్‌ఛేంజర్‌గా అభివర్ణిస్తూ ఆమనగల్లు పట్టణంలో సోమవారం అధికారపార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. కేరళరాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారంలో పాల్గొని ఆకట్టుకునే స్పీచ్‌లతో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారణమయ్యారన్నారు. గేమ్‌ఛేంజర్ సంబురాలకు తెరలేపుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా టిపిసిసి సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరైనారు. ఈమేరకు జాతీయ రహదారి ప్రధానకూడలి చౌరస్తాలో బాణాసంచా కాల్చి సందడిచేశారు. కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బిచ్యానాయక్, బిక్యానాయక్ తదితరులు ఉన్నారు.

## సమతుల్యఎరువుల వాడకంతో అధిక దిగుబడులు

-మండలవ్యవసాయ అధికారిణి రేణుకచక్రవర్తిని

**తలకొండపల్లి, మే 4, ప్రభాతవార్త:**
ప్రస్తుతం రైతులు చేసే వ్యవసాయంలో సమతుల్య ఎరువుల వినియోగం పాటిస్తే ఖర్చులుతగ్గి దిగుబడులు పెరుగుతాయని మండల వ్యవసాయాధికారిణి రేణుకచక్రవర్తిని అన్నారు. సోమవారం తలకొండపల్లి మండలకేంద్రంలోని రైతువేదికలో రైతులవారోత్సవాల్లో భాగంగా నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి సి.రేణుకచక్రవర్తిని, స్థానిక సర్పంచ్ కటికల శేఖర్‌యాదవ్, వ్యవసాయ విస్తరణ అధికారులు లలిత, సుష్మిత, త్రైలోక్య, శ్రీనాథ్, అనిత, వెటర్నరీ డాక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల ఆధారంగా ఎరువులను వాడాలి



ఎరువుల వాడకంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**చౌడపూర్, మే 4, ప్రభాతవార్త:**
ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం మండలపరిధిలోని చౌడపూర్, మరికల్, కన్మన్ కల్వ గ్రామాల రైతువేదికలో సమావేశాలను ఏర్పాటుచేశారు. గ్రామాల్లో రైతులు నేల నమూనాలను సేకరించి, పరీక్షలుచేయించిన అనంతరం పంటలను వేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి పరిమళ సూచించారు. చౌడపూర్ వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్ రసాయన ఎరువులు, బయో ఎరువులు, సేంద్రియ ఎరువులు కలిపి వాడటం వల్ల జరిగే లాభాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ భావన, వంశీకృష్ణ, సర్పంచులు నవీన్, మధుసూదన్‌రెడ్డి, నరసింహ, సర్పంచ్ శీను, లక్ష్మయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త న్యాయమూర్తికి సన్మానం



న్యాయమూర్తిని సన్మానిస్తున్న బార్ అధ్యక్షుడు యాదిలాల్

**ఆమనగల్లు, మే 4, ప్రభాతవార్త:**
ఆమనగల్లు ఫస్ట్ మేజిస్ట్రేట్ కోర్టుకు న్యాయమూర్తిగా నియమితులైన నారం అరుణ్‌కుమార్‌ను సోమవారం ఆమనగల్లు బార్ అసోషియేషన్ ప్రతినిధులు మార్యదపూర్వకంగా కలుసుకున్నారు. అసోషియేషన్ అధ్యక్షుడు అండేకర్ యాదిలాల్ నేతృత్వంలో కలుసుకుని సన్మానించారు. ఈసందర్భంగా కోర్టు పరిధిలోని పలు అంశాలను వారు సునిశితంగా చర్చించారు. కోర్టులపట్ల ప్రజల్లో మరింతవిశ్వాసం కలిగేలా అందరం సమన్వయంతో కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో అసోషియేషన్ ఉపాధ్యక్షులు శేఖర్, కార్యదర్శి మధు, కోశాధికారి మల్లేశ్, ప్రతినిధులు గణేశ్‌గౌడ్, సంతోష్‌కుమార్, సర్దార్‌నాయక్, లక్ష్మణశర్మ, దుద్దు ఆంజనేయులు, మల్లేశ్, రామకృష్ణ, జగన్‌గౌడ్ ఉన్నారు.

## అభివృద్ధికి పట్టం కడదాం..

**మొయినాబాద్, మే 4, ప్రభాతవార్త:**
హైదరాబాద్ నగరం విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో గుడిమల్కాపూర్ కూరగాయలమార్కెట్, పూలమార్కెట్‌ను మొయినాబాద్ మండలపరిధిలోని అజీజ్‌నగర్ రెవెన్యూలో ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలుచేపట్టిన విషయం తెలిసిందే. ఈక్రమంలో సోమవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పాలకవర్గం ఈప్రతిపాదనకు స్వాగతం తెలుపుతూ అనుకూల తీర్మానంచేసింది. మున్సిపాలిటీలో మొత్తం 26 మంది కౌన్సిలర్లలో 14 మంది మార్కెట్ ఏర్పాటుకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గుడిమల్కాపూర్ కూరగాయల, పూలమార్కెట్‌లు మొయినాబాద్ పరిధిలోకి రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. అజీజ్‌నగర్ రెవెన్యూలోని 176, 23ఎకరాల 22గుంటలు హిమాయత్‌నగర్ రెవెన్యూలో సర్వేనెంబర్ 151, 19ఎకరాల 10గుంటలు రెండు సర్వే నంబర్లలో మొత్తం 42ఎకరాల 32గుంటలు ప్రభుత్వభూమిలో మార్కెట్‌లు ఏర్పాటుచేయడం వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలులభిస్తాయని, భూములుకోల్పోతున్నరైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగురాజు, కౌన్సిలర్లు కర్రోల శ్రీధర్, షాబాద్ కిషన్, గీతావనజాక్షి తదితరులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను ప్రారంభించిన సర్పంచ్

**కేశంపేట, మే 4, ప్రభాతవార్త:**
కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులను సర్పంచ్ పోచమోని రమేష్‌యాదవ్ సోమవారం ప్రారంభించారు. ఉపాధిహామీ పనులను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధిహామీ పథకంలో భాగంగా అన్నమోని రాఘవులు వ్యవసాయ పొలంలో ఫాంఫండ్ పనులు చేపట్టామని, ఈ పనుల ద్వారా రైతులకు, గ్రామస్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, గ్రామ రైతులు కొండల్‌రెడ్డి, పారేస్, మల్లేష్, జంగయ్య, కృష్ణయ్య, బాలాజీ, రాఘవేందర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కారుపై విశ్వాసంతో గెలుపు

-ఎన్‌బిసి మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి

**ఆమనగల్లు, మే4, ప్రభాతవార్త:**
దేశంలోని వివిధరాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి సాధిస్తున్న ఎన్నికల విజయాలు ప్రజల్లో పెరుగుతున్న డబుల్ ఇంజన్ సర్కారుపై విశ్వాసానికి ప్రతీకని జాతీయ ఓబిసి కమిషన్ మాజీసభ్యుడు, రాష్ట్ర సీనియర్‌నేత తల్లోజు ఆచారి అన్నారు. కేంద్రప్రభుత్వ సంక్షేమపథకాలు, ప్రధాని మోడీ నాయకత్వంపై నమ్మకమే అందుకు కారణమని ఆయన కొనియాడారు. 5రాష్ట్రాల్లో జరిగిన సాధారణ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి సారథ్యంలో కూటమి విజయాలు సాధించడం చారిత్రాత్మకమన్నారు. వెస్ట్ బెంగాల్, అసోం, పుదిచ్చేరి రాష్ట్రాల్లో బిజెపి కూటమి విజయం సాధించడంతో మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆమనగల్లు పట్టణంలో సంబురాలు నిర్వహించారు. అధినేత ఆచారి ముఖ్యఅతిథిగా హాజరైనారు. రాజీవ్ కూడలిలో బాణాసంచాకాల్చి, మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ బిజెపి విజయంపై ప్రశంసల జల్లు కురిపించారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో కూడా డబుల్ ఇంజన్ సర్కారు విజయం సాధించి బిజెపి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. దేశంలో ఏరాష్ట్రమైనా సరే బిజెపినే పాలిస్తుందని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు కెకె.శ్రీను, పట్టణ అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, సీనియర్‌నాయకులు చెక్కాల లక్ష్మణ్, గోరటి నర్సింహ్మా, కౌన్సిలర్‌లు ఎర్రవోలు మహేశ్, మొక్తాల వెంకటయ్య, వరికుప్పల శ్రీనివాస్, కోఆప్షన్‌మెంబర్లు చుక్కా అల్లాజీగౌడ్, కండె భాస్కర్, శ్రీకాంత్ సింగ్, నాగిళ్ల బుచ్చయ్య, దుద్దు కృష్ణ, పద్మప్రశాంత్, వెంకటేశ్, యాదగిరి తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీలు నిండి ఇళ్లలోకి వస్తున్న మురుగునీరు

-దుర్వాసనతో అవస్థలు పడుతున్న గిరిజనులు



తాటిగడ్డ తండాలో మురుగు నీరు ఇళ్లలోకి వస్తున్న దృశ్యం

**నందిగామ, మే 4, ప్రభాతవార్త:**
నందిగామ మండలం సిడితాండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తాటిగడ్డ తండాలో అండర్‌డ్రైనేజీలు నిండి పొంగిపొర్లుతున్నాయి. అధికారుల అలసత్వం, పాలకుల నిర్లక్ష్యం వెరసి మురుగునీరు సాఫీగా వెళ్లడానికి చర్యలు తీసుకోకపోవడంతో సమస్య తలెత్తిందని గిరిజనులు వాపోతున్నారు. డ్రైనేజీ నిండి ఏకంగా 2వ వార్డు సభ్యురాలు ఇంట్లోకి రావడం చర్చనీయాంశమైంది. ప్రజలకు రోగాలు ప్రబలకముందే డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాలని తండావాసులు కోరుతున్నారు.

# దేవాలయాలు ఆధ్మాత్మిక కేంద్రాలు

-నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం
-ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్‌రెడ్డి



విగ్రహప్రతిష్ఠా మహోత్సవానికి ముస్తాబవుతున్న హేమాద్రి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం

**కీసర, మే 4, ప్రభాతవార్త:**
భారతీయ సంస్కృతిలో దేవాలయాలు ఆధ్మాత్మిక కేంద్రాలుగా నిలుస్తున్నాయని, ప్రజల్లో భక్తిభావం పెంపొందించడంలో నూతన దేవాయాల నిర్మాణాలు అత్యంత ఆవశ్యకమని హేమాద్రి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థాన ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 9వతేదీవరకు హేమాద్రి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహప్రతిష్ఠా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్ఠా మహోత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లుచేస్తున్నామని తెలిపారు. ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు చలువ పందిళ్లు వేయిస్తున్నట్లు తెలిపారు. స్వామివారి విగ్రహప్రతిష్ఠకు వచ్చే భక్తులకు ప్రతి రోజు అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయ నిర్మాణానికి భక్తులు ఇప్పటికే భారీమొత్తంలో విరాళాలు ఇచ్చినట్లు తెలిపారు. స్వామివారి విగ్రహప్రతిష్ఠ రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారని, అందుకు పోలీసు ఉన్నతాధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.